www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 245 శనివారం, మే 30, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..


హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మహనీయుల విగ్రహాల ఏర్పాటులో ఇబ్బందులు

### - అధికారులతో సమీక్షించిన మంత్రి అడ్లూరి



**హైదరాబాద్,మే 29 :** మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం మిగతా2లో...

## తెలంగాణలో అంచనాను మించి

# ధాన్యం ఉత్పత్తి

● అయిన ఆచివరి గింజ వరకు కొంటూనే ఉన్నాం ● తడిసిన ధాన్యం సైతం కొని రైతులను ఆదుకున్నాం ● అదనపు కొనుగోళ్లకు రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం ● మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడి



**హైదరాబాద్,మే 29 :** దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఈ మాట కేంద్రమే చెప్పిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం అన్నారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే అదనంగా కొనుగోలు చేశాం అన్నారు. . దీనికోసం రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత మాది అని ఉత్తమ్ తెలిపారు. ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహ నాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా2లో...



## కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

### - పార్థివ దేహం వద్ద పుష్పాంజలి

**రాజన్నసిరిసిల్ల,మే 29 :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ పార్థివదేహానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. గుండెపోటుతో కాసర్ల పద్మ మరణించారనే వార్త తెలియగానే హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయల్దేరి ఆయన సిరిసిల్లకు వచ్చారు. అనంతరం కాసర్ల పద్మ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి

మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

యూపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనకు బాధ్యులెవరు


నీట్ పేపర్ లీక్‌పై మరోమారు సుప్రీం ఆగ్రహం




**న్యూఢిల్లీ,మే 29 :** నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని మిగతా2లో...

## శ్రీవాణి టిక్కెట్లలో మార్పులు

### - 1గంటలోపు బుక్ చేసుకున్న వారికి 4గంటలకు దర్శనం



**తిరుమల,మే 29 :** భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించిన దర్శన టికెట్ల కేటాయింపులో పలు మార్పులు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి తెలిపింది. శ్రీవాణజ టిక్కెట్లు నేరుగా బుక్ చేసుకున్న వారికి అదేరోజు సాయంత్రం దర్శనం కలగనుంది. ఈ టికెట్లు మిగతా2లో...

## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

### - కాంగ్రెస్ తీరుపై హరీష్ రావు ఆగ్రహం



**హైదరాబాద్,మే 29 :** రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్‌సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే , అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం మిగతా2లో...

## రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

- జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలి
- 31న కార్మికులందరూ డిమాండ్ డేను పాటించాలి
- కార్మికులకు ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపు




## నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

### వారిని కఠినంగా శిక్షించి తీరుతాం: విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్




**న్యూఢిల్లీ,మే 29 :** నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యూజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్నపత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్-ట్రాక్ కోర్టులలో విచారిస్తామని.. తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నా రు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ మిగతా2లో...

## రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాలి

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలం

ప్రజలు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దు: మంత్రి తుమ్మల



**హైదరాబాద్,మే 29 :** హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆర్గానిక్ మేళా ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, సాగు విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఢాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఆర్గానిక్ సాగు వైపు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఆహార పదార్థాలు రసాయనాల ప్రభావంతో కలుషితమవుతున్నాయని

మిగతా2లో...

## చర్లపల్లి జైలుకు బండి భగీరథ్ తరలింపు



**హైదరాబాద్,మే 29 :**

పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. 3 రోజుల పోలీస్ కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజిగిరి కోర్టులో హాజరు పర్చారు. కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించి కొన్ని ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

## విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకే రైతు డిస్కం

2లో

● భవిష్యత్‌లో మోటర్లకు మీటర్లు పెట్టి సబ్సిడీలు ఎత్తివేసే కుట్ర ● ఈఆర్‌సీ ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్‌ఎస్, ప్రజా సంఘాల అభ్యంతరాలు ● రైతులకు మెరుగైన విద్యుత్ కోసమే మూడో డిస్కం ● అనుమతించాలని కాంగ్రెస్ విజ్ఞప్తి ● విద్యుత్ ఉద్యోగ సంఘాల వినతివాడి, వేడిగా సాగిన రైతు డిస్కం బహిరంగ విచారణ ● ఈఆర్‌సీ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

# నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది.అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ లీక్ ఎలా అయ్యిందని అన్నారు. ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలను సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21 నాటి పరీక్ష నిర్వహణ కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

# తెలంగాణలో అంచనాను మించి ధాన్యం ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు 20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. 'ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం పండింది.. ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు జరుగతున్నాయని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కనీస మద్దతు ధరకే అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎంఎస్ పీ ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు 16వేల కోట్ల రూపాయలు ఖర్చు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో 143 లక్షల టన్నుల ధాన్యం పండితే.. ఇప్పటివరకు 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నామన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది..అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వం కేవలం 5 లక్షల ధాన్యమే కొనుగోలు చేస్తామని చెబుతోంది.. ఏటా తెలంగాణ నుంచి ధాన్యం కొనుగోళ్లను తగ్గిస్తూ వస్తోంది. ధాన్యం కొనుగోళ్లు పెంచాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోవడం లేదు. బీజేపోళ్లు ధర్నా చేసుడు కాదు.. ఢిల్లీకి వెళ్లి వడ్లను కొనాలను కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు 16వేల కోట్ల రూ.లు అదనంగా ఖర్చు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న చివరి గింజ వరకు ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణలో 2వేల మిల్లులు పనిచేస్తున్నాయన్నారు. ధాన్యం తరలించేందుకు 13వేల వాహనాలు సిద్దంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హమాలీల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ధాన్యం కొనుగోలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బీఆర్ ఎస్ హయాంలో ఏడాదికి 15వేల ఇస్తే కాంగ్రెస్ హయాంలో 49వేల కోట్లు ఇస్తున్నామన్నా రు మంత్రి.. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొంంటే.. ఏపీలో 24 లక్షలే కొన్నరని పోల్చి చెప్పారు. ఇప్పటి వరకు రూ.11వేల 50కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. రెండున్నరేళ్లలో రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వడ్లను కొన్న 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నా మన్నారు. చివరి గింజ కొనేవరకు కొనుగోలు కేంద్రా లు పనిచేస్తాయని, ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన 10వేల 214 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ను ఆదుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుబడుల కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల సారవంతత దెబ్బతింటోందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రసాయనాలతో పండించిన పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజల్లో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులు వేగంగా విస్తరిస్తుండటానికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు, రసాయనాల ప్రభావం కూడా ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి వినియోగదారులు నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. ఎంత ఎక్కువగా ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే, అంత ఎక్కువగా రైతులు సేంద్రియ సాగు వైపు ఆకర్షితులవుతారని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహార వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే సమాజానికి ఆరోగ్యవం తమైన భవిష్యత్తును అందించగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు నశిస్తాయని, ఇది భూమి సారంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మంత్రి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించేందుకే రైతు డిస్కం

**● భవిష్యత్‌లో మోటర్లకు మీటర్లు పెట్టి సబ్సీడీలు ఎత్తివేసే కుట్ర ● ఈఆర్‌సీ ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్, ప్రజా సంఘాల అభ్యంతరాలు ● రైతులకు మెరుగైన విద్యుత్ కోసమే మూడో డిస్కం ● అనుమతించాలని కాంగ్రెస్ విజ్ఞప్తి ● పైలట్ ప్రాజెక్ట్ చేపట్టి...ఈ తర్వాతే ముందుకెళ్లాలి ● విద్యుత్ ఉద్యోగ సంఘాల వినతివాడి, వేడిగా సాగిన రైతు డిస్కం బహిరంగ విచారణ ● ఈఆర్‌సీ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ**




**హైదరాబాద్,మే 29 :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయబోయే రైతు డిస్కం అనుమతులపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) శుక్రవారం హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లోని విద్యుత్ నియంత్రణ్ భవన్‌లో బహిరంగ విచారణ నిర్వహించింది. మండలి చైర్మెన్ జస్టిస్ దేవరాజు నాగార్జున్, సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, కంచెర్ల రఘు బహిరంగ విచారణ నిర్వహించారు. రైతులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యుత్ ఉద్యోగ సంఘాలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. విచారణ ప్రారంభంలో తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్‌పీడీసీఎల్) చైర్మెన్ ముషారఫ్ అలీ ఫారుఖీ డిస్కం ఏర్పాటు, నిర్వహణ, ఆర్థిక స్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణలోని రెండు డిస్కంలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని పేర్కొన్నారు. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ డిస్కంల సమీకృత నష్టాలు సుమారు రూ.69,741 కోట్లు కాగా, ప్రభుత్వ విభాగాల నుంచి రూ.54,090 కోట్లు రావాల్సి ఉన్నాయని వివరించారు. ఈ ఏడాది విద్యుత్ వినియోగ నష్టాలు 19.8 శాతంగా నమోదయ్యాయన్నారు. రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను కొంత మంది పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు. వీటన్నింటికి చెక్ పెట్టడంతో పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామనీ, దీనికి సంబంధించిన అనుమతులను మంజూరు చేయాలని ఈర్సీకి విజ్ఞప్తి చేశారు. ఒప్పందం ప్రకారం విద్యుత్ లైన్లు, డీటీఆర్‌లు, వ్యవసాయ పంపుసెట్ల బదిలీకి ఎలాంటి అభ్యంతరం లేదని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు జితేష్ వి.పాటిల్, వరుణ్‌రెడ్డి తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎస్.నిరంజన్‌రెడ్డి, ఎం.జగదీశ్‌రెడ్డి తమ వాదనలు వినిపించారు. సబ్సీడీలను ఎత్తివేసేందుకే సర్కార్ రైతు డిస్కం ఏర్పాటు చేస్తోందని ఆరోపించారు.ప్రస్తుత సమీకృత వ్యవస్థలో లేని అదనపు ప్రయోజనం ఈ కొత్త సంస్థ ద్వారా ఏమొస్తుందో అటు రైతులకు, ఇటు విద్యుత్ వినియోగదారులకు అర్థం కావడం లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కేవలం వ్యవసాయ వినియోగదారుల కోసం ప్రత్యేక డిస్కంను ఏర్పాటు చేయలేదన్నారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తున్న తెలంగాణ విద్యుత్ రంగాన్ని ప్రమాదకరమైన పునర్వ్యవస్థీకరణ ప్రయోగానికి గురిచేస్తున్నారనీ, రైతు డిస్కం ప్రతిపాదన వెనుక అనుమానాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు డిస్కం నిజం అయితే మిషన్ భగీరథ, లిఫ్ట్ ఇరిగేషన్, హెచ్ఎండబ్ల్యూఎస్-ఎస్‌బీ, మున్సిపల్ నీటి సరఫరా వ్యవస్థలను కూడా ఒకే సంస్థ పరిధిలోకి ఎందుకు తీసుకువస్తున్నారని ప్రశ్నించారు. ఈఆర్సీసీ రైతు డిస్కంకు అనుమతించొద్దని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష?్షలు అరిబండి ప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణలో డిస్కంల నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలే కారణమన్నారు. రూ.5 కోట్ల మూల ధన పెట్టుబడి, రూ.29 వేల కోట్ల మైనస్‌లో ఉన్న సంస్థ రైతులకు ఎలా సేవలందిస్తుందని ప్రశ్నించారు.

# శ్రీవాణి టిక్కెట్లలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు విడుదల చేస్తారని.. మధ్యాహ్నం 1 గంటలోపు బుక్ చేసుకున్న భక్తులకు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనానికి అనుమతించనున్నట్లు పేర్కొంది. కాగా ఈ విధానం జూన్ 10 నుంచి అమలులోకి రానుంది. ఈ కోటాలో బుకింగ్ కాని టికెట్లను తిరిగి కరెంట్ బుకింగ్ కోటాలో ఇస్తామని పేర్కొంది. ఈ విధానం 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని తితిదే వెల్లడించింది. ప్రస్తుతం రోజుకు 1500 శ్రీవాణి టికెట్లను తితిదే ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచుతోంది. వీటిలో 500 దర్శన టికెట్లను మూడు నెలలు ముందుగానే ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ కింద అందుబాటులోకి తీసుకొస్తోంది. మరో 200 శ్రీవాణి దర్శన టికెట్లను తిరుపతి విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కింద జారీ చేస్తోంది. ప్రస్తుతం రోజువారీ కరెంట్ బుకింగ్ కోటాలో అందుబాటులో ఉన్న 800 దర్శన టికెట్లలో ఇప్పటికే రూ.10 వేలు విరాళం చెల్లించి దర్శన టికెట్ కోసం వేచి ఉన్న దాతలకు ప్రతిరోజూ 300 టికెట్లు ప్రత్యేకంగా కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ సదుపాయం 2025 మే 1 నుంచి విరాళం చెల్లించిన అర్హులైన దాతలకు వర్తించనుందని తితిదే తెలిపింది.

# నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎస్ఈ మూల్యాంకన వ్యవస్థలో ఓఎస్ఎ ఒకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. వాటిని ప్రస్తుతం ఐఐటీ నిపుణుల సహాయంతో పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీబీఎస్ఈ ఉపయోగించే పేమెంట్ గేట్‌వే విదేశీ హ్యాకర్ల నుంచి జరిగిన సైబర్‌దాడికి గురైందని హాట్ కామెంట్స్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, వ్యవస్థను బలోపేతం చేయడంలో సీబీఐ సైబర్ బృందం సీబీఎస్ఈకి సహకరిస్తోందని తెలిపారు.11 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే తమ జవా బు పత్రాల కాపీలను పొందగా.. నాలుగు లక్షలకు పైగా అభ్యర్థులు పునఃమూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని.. ప్రక్రియను మెరుగుపరచడానికి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

# కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మకు ఘనంగా నివాళులర్పించారు. కాసర్ల పద్మ 2020లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి మున్సిపల్ ఎన్నికల్లో 27వ కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పటికీ ఆమె ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. పది రోజుల కిందట కాసర్ల పద్మ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు. పద్మ మృతి పట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పాలకవర్గం, పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, ఆమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటులో ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. విగ్రహాల ఏర్పాటులో అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నియమాలకు విరుద్ధమైన స్థలాలపై ముందుగానే నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో అభ్యంతరాలు చెప్పొద్దని అధికారులకు మంత్రి సూచించారు. దళిత సంఘాల నాయకులపై అనవసరంగా కేసులు పెట్టొద్దని తెలిపారు. అలాగే ప్రజల భావోద్వేగాలను గౌరవించాల్సి ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్, ఫులే, జగ్జీవన్ రామ్ ఆశయాలే ప్రభుత్వానికి మార్గదర్శకమని చెప్పారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అభివర్ణించారు. విగ్రహాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారంపైనే ప్రధాన దృష్టి పెట్టాల్సి ఉందని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

# ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని అటకెక్కించారని, రైతు బంధు బంద్ చేశారని, పంట బోనస్ బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

# రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం



**హైదరాబాద్,మే 29 :** రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కార్మికులందరూ డిమాండ్ డేను పాటించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో-కన్వీనర్ బి.యాదగిరి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి చర్యలు చేపట్టి శాసనసభలో బిల్లు కూడా పాస్ చేసిందని గుర్తు చేశారు. కేవలం విలీన తేదీని ప్రకటించాల్సిన సమయంలో ప్రభుత్వాలు మారాయని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా మంత్రులతో కూడిన ఉపసంఘం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి అధికారికంగా ప్రకటన చేశారని తెలిపారు. ఇటీవల విలీనం కంటే ముందు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో కార్మికుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నదని అన్నారు. ఆర్టీసీ విలీనానికి అపాయింటెడ్ తేదీని తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2న ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరుతూ మే 31 న సింగిల్ డిమాండ్ పై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో, యూనిట్లలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిమాండ్ డే పాటించాలని పిలుపునిచ్చారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందకపోయినా

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం 2029 ఎన్నికల్లో 33% టికెట్లను మహిళలకు కేటాయిస్తామని

## తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం





**అనంతపురం:** మహిళలకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తూ, నాయకత్వ అవకాశాలను విస్తరించే ఈ నిర్ణయం నిజమైన మహిళా సాధికారతకు నిదర్శనం. గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కుకల్పిస్తూ వారికి ప్రాముఖ్యత కల్పించడం జరిగింది. రాప్తాడు నియోజకవర్గంలో ప్రస్తుత శాసనసభ్యురాలు పరిటాల.సునీతమ్మ గొప్పమహిళా నాయకురాలుగా ప్రజాసేవలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఉండడం మాకు గర్వకారణం. సునీతమ్మ కూడా మహానాడు సందర్భంగా మాట్లాడుతూ గతంలో పరిటాల రవీంద్రకి అన్న నందమూరితారక రామారావు ఏ విధంగా అయితే ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించారో.నేటిరోజు నారాచంద్రబాబు నాయుడు కూడా మహిళనైన నన్ను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్నారని చెప్పడం తెలుగుదేశం పార్టీ మహిళలకు ఎంత గొప్ప ప్రాధాన్యతనిస్తుందో అర్థమవుతోంది.ఈ రోజున ఇంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న నారా లోకేష్కి నారాచంద్రబాబు నాయుడుకి మా మహిళా శాసనసభ్యులైనా పరిటాల సునీతమ్మ కుకృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికిఅనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీనందు పాలాభిషేకం చేసి మహిళా మణుల సమక్షంలో కృతజ్ఞతలు తెలియజేసారు.

# మల్లయ్య కొండల మైనింగ్ మానవాళికి పెనుముప్పు

## బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ

**తంబళ్లపల్లె:** లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవం ముక్కంటి నిలయాలుగా నిలిచిన తంబళ్లపల్లె (సాధు, ఇనుము, మల్లయ్య) మల్లయ్య కొండల్లో మైనింగ్ చేపడితే లక్షలాది జీవరాశులు, మూగజీవాలు, వేలాదిమంది అటవీ శివార్ల ప్రజలు జీవనోపాధి కోల్పోవడంతో పాటు భవిష్యత్తులో పర్యావరణం కాలుష్యమై మానవాళికి పెనుముప్పు ఏర్పడుతుందని బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక్షాత్తు ఆ మహా శివుడు సాదుకొండ నుండి సొరంగ మార్గంలో ఇనుము కొండ ద్వారా మల్లయ్య కొండ చేరి స్థిరపడినట్లు పురాణాలు చెబుతున్నాయని దీంతోపాటు స్థానిక లక్షలాది శివ భక్తుల మనోభావాలను ప్రభుత్వాలు గుర్తించాలని ఈ ప్రాంతంలో మైనింగ్ చేపడితే వాతావరణ కాలుష్యం, దుమ్ము ధూళితో అనారోగ్యాలు, భూములు నిస్సారమై పంటలకు పనికి రాకుండా పోయి ఎడారి ప్రాంతం లా మారుతుందని ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. నేడు తంబళ్లపల్లె ప్రాంతానికి మల్లయ్య కొండలు పెట్టని కోటలా అటవీ ప్రాంతం పచ్చటి పర్యావరణం, లక్షలాది వన్యప్రాణులు, పశు పక్షాదులు, జీవరాసులు ఆశ్రయం కోల్పోవడంతో పాటు ఈ కొండలను నమ్ముకున్న కొండ శివారు ప్రాంతాలలోని వందలాది గ్రామాల ప్రజలు జీవనోపాధి కోల్పోతారని తెలిపారు. మల్లయ్య కొండ ఇప్పటికే అన్ని రకాలుగా అభివృద్ధి వైపు నడిచి లక్షలాదిమంది భక్తులకు మహాశివుడు ఆరాధ్య దైవంగా నిలిచాడని ఇలాంటి పవిత్రమైన కొండలను మైనింగ్కు అప్పజెప్పడం స్థానిక ప్రజలకు



శరాఘాతంగా తయారవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా మైనింగ్ కార్యక్రమాలను ఆపాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎంపీడీవో చొరవతో తెట్టు గ్రామం వడ్డీ కణం రోడ్డు పనులు మొదలు



**మదనపల్లి:** జనసేన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం తెట్టు గ్రామం వడ్డీ కణం రోడ్డు తాత్కాలిక మరమ్మతులను కూటమి ప్రభుత్వం చొరవతో ఎండిఓ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది.ప్రస్తుతం తేట్టు గ్రామ రైతుల ఇబ్బందులను గుర్తించి వాళ్ళు పాల సేకరణకు ధాన్యాలు సమకూర్చుకొనుటకు వాహనాలు వెళ్లి రావుటకు ఇబ్బందులు లేకుండా వర్షాకాలనికి పశువులు వెళ్లడానికి బండ్లు వెళ్లి రావడానికి మట్టిని గుంతలకు వేసి సరి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామచంద్ర, భరత్ నాయక్, బండి వినోద్, హరిబాబు తేట్టు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థలమెంచి.. సంచి ఉంచి

నాణ్యమైన చదువు అందరికీ ఇంకా అందలేదు కదా! దానికి తోడు నిరుద్యోగం ముదిరితే.. రెండు వైపులా కాలే కొవ్వొత్తిలా యువత పరిస్థితి తయారవ్వతుంది కదా! పదిమంది చేసే పని ఒక్కరే చేయవచ్చని భుజాలు ఎగరేసుకోవడం కాదు. ఏనుగు పాదాల కింద ఎన్ని చీమలు నలిగిపోతాయో.. ఆర్థిక అసమానతలు, నిరక్షరాస్యత, నిరుద్యోగం, స్త్రీ వివక్ష, కులాల హెచ్చు తగ్గులు, మతాల విభేదాలు అవన్నీ కలగలిసి ప్రజల జీవితాల్ని ఇబ్బంది పాలుజేస్తాయా! ప్రభుత్వమే కాదు, మనం కూడా దీర్ఘంగా ఆలోచించాలి..కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా ఈరకం మాటలు మామూలే. కొత్త ఉపాధి మార్గాలు వస్తాయి. ఈ అపోహలు పటాపంచలవుతాయి. శాస్త్రీయ దృక్పథంతో, తక్కువ మానవ వనరులతో మనల్ని విజయపు అంచులకు తీసుకెళ్లే ఈ మేధ వల్ల మనకి సమయం ఆదా, వేగం, కచ్చితత్వం ఎక్కువ ఉంటుంది. నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు, ఉత్పత్తిని పెంచేందుకు దీన్ని ఉపయోగించుకోకపోతే మనం మార్కెట్లో నిలబడలేం. కాదు కాదు.. అసలు మార్కెట్లోనే ఉండం" ఉపన్యాసం ఇస్తున్నాడు ధర్మకీర్తి. కృత్రిమ మేధను 'డే ఆఫ్ డిమాండ్'గా అభివర్ణిస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణుడైన ధర్మకీర్తి తనదైన శైలిలో చెబుతూ ఉన్నాడు. ఓ పెద్ద కార్పోరేట్ సంస్థ తమ ఉన్నతాధికారులకు తిరుపతిలో ఒక స్టార్ హోటల్లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం అది. **"ప్రపంచం మారుతోంది..** మనం మారకుంటే మనకి మనుగడ ఉండదు. ప్రపంచమంతా కృత్రిమ మేధ వైపు పరుగులు తీస్తోంది.

# నిజాయితి గల ఆవు




ఒక రోజు ఒక అడవిలో వేటకు బయలుదేరిన పులికి ఒక ఆవు కనిపించింది. ఆ ఆవు ప్రశాంతంగా అడవిలో గడ్డి మేస్తోంది. ఆ ఆవుని చూడగానే పులికి నోరూరుంది. ఈ రోజు ఆవు భోజనం బాగుంటుంది అని నిశ్చయించు కుంది. ఆ ఆవు పంజా విసరడానికి రెడీ అవుతుంటే ఆవు చూసింది. "ఆగండి పులిగారు, ఆగండి!" అని గట్టిగా కేక పెట్టింది. పులి నిర్ఘాంత పోయింది. ఇంత వరకు ఏ జంతువూ పులిని ఆగమని అడగలేదు. జంతువులు భయ పడడం, పరుగు పెట్టడం, వాటిని వేటాడడం, పులికి తెలుసు. కాని ఇలా ఆగమనడం? ఇది కొత్త విషయం. సంగతేంటో తెలుసుకుందామని పులి ఆగింది. "అడగ గానే ఆగినందుకు ధన్యవాదాలు. మీకు అడ్డు పడినందుకు క్షమించండి." అంది ఆవు. "విషయం ఏమిటో చెప్పు" అంది పులి. "నాకు ఇంట్లో ఒక దూడ ఉంది. నేను రోజు పొద్దున్నే ఆ దూడకి పాలు ఇచ్చి, ఈ అడవిలోకి వచ్చి, రోజంతా గడ్డి మేస్తాను. సాయంత్రం మళ్ళి వెళ్లి దూడకు పాలిస్తాను. రోజు లాగానే ఈ రోజు కూడా దూడతో సాయంత్రం మళ్ళి వస్తానని, పాలు ఇస్తానని చెప్పాను. ఇప్పుడు వెళ్లక పోతే నా దూడకు పాలుండవు. జీవితమంతా అమ్మ ఏమైంది అని ఆలోచిస్తూ వుంటుంది నా బిడ్డ. మీరు నాకు ఒక్క పూట గడువిస్తే నేను ఇంటికి వెళ్లి దూడకి పాలిచ్చి, జరిగిందంతా చెప్పి, మళ్ళీ పొద్దున్నే వచ్చేస్తాను. ప్లీజ్ ఈ సహాయం చేయండి!" అని ఆవు అడిగ్గింది. పులి నవ్వడం మొదలెట్టింది. "బాగానే చెప్పావు కథ. నా నుంచి తప్పించుకోవడానికే కదా?" అంది. "లేదు, పొద్దున్నే వచ్చేస్తాను కదా, నన్ను నమ్మండి" అంది ఆవు. పులికి ఆవు మాట నమ్మాలో, నమ్మ కూడదో అర్థం కాలేదు. ఒక విధంగా ఆలోచిస్తే ఆవు మాటల్లో చాలా నిజాయితి కనిపించింది. కాని ఇలాంటి కథ ఎవరు నమ్ముతారు? ఒక సారి పులిని తప్పించుకున్న వాళ్ళు మళ్ళి ఆ పులి దగ్గిరకి వెళతారా? అసలు సాధ్యమా? ఏది ఏమైనా ఆవు తెలివిని మెచ్చుకో వలసిందే. సరేలే వేరే ఆహారం ఏదైనా వెతుక్కుందాము, ఆవుని వదిలేద్దాము అని నిశ్చయించుకుంది పులి. మళ్ళీ ఆవు తిరిగి రాదని తెలిసినా ఊరికే "సరే వెళ్ళు, రేపు పొద్దున్నే ఇక్కడే నీ కోసం ఎదురు చూస్తాను" అని ఆవుతో అంది. ఆవు మొహం మీద సంతోషం, ఆశ్చర్యం రెండు కనిపించాయి. ఆవు, "నేను తప్పకుండా వస్తాను, నా మాట నమ్మండి" అని ఇంటికి బయలుదేరింది. ఇంట్లో దూడకి పాలు ఇచ్చి, జరిగింది చెప్పింది. అమ్మ లేకపోయినా పరవాలేదు, నీకు అందరు సహాయం చేస్తారు నువ్వు మంచిగా ఉండాలి, అని దూడకి ధైర్యం చెప్పింది. గ్రామంలోని తన బంధువులు, మిత్రులు అయిన ఇతర ఆవులకి కూడా జరిగిన సంగతి చెప్పి, "నేను లేనప్పుడు నా దూడని కూడా మీ బిడ్డ లాగా చూసుకోండి," అని కోరింది. ఇతర ఆవులన్నీ కలిసి ఈ ఆవుని తిరిగి వెళ్ళకుండా ఆపడానికి ప్రయత్నం చేసాయి. "పులినుంచి తప్పించుకుని మళ్ళి వెళతానంటావేంటి? అసలు ఇందులో అర్ధముందా?" అని చాలా నచ్చ చెప్పడానికి చూసాయి. కాని మన ఆవు, "లేదు, నేను మాట ఇచ్చాను, నా దూడకి పాలు ఇచ్చి, ఎవరికైన అప్ప చెప్పి తప్పకుండా తెల్లారగానే వచ్చేస్తానని మాట ఇచ్చాను" అని చెప్పింది. పొద్దున్నే ఆవు దూడ విడిపోతూ బాగా ఏడిచాయి. మరొక సారి ఆలోచించుకోమని బంధు మిత్రులు చెపుతున్నా తాను మాట మీద నిలపడాలని ఆవు అడవిలోకి వెళ్ళింది. కాని మనసు మట్టుకు భారంగానే వుంది. బాగా భయ పడుతూ అడవి చేరుకుంది. అడవిలో పులికి ఆవు వస్తుందని ఏ మాత్రం నమ్మకం లేదు! అయినా ఎందుకో ఒక ఉత్సుకత. ఆవు వస్తుందా రాదా అని తెలుసుకోవాలనే ఆసక్తి. అందుకని అనుకున్న సమయానికి మళ్ళి ఆ ఆవును కలుసుకున్న చోటికి వెళ్ళింది. అక్కడ ఆవుని చూసి చాలా ఆశ్చర్య పోయింది. "నువ్వు నిజంగా వస్తావనుకో లేదు! నీ దూడకి చెప్పావా?" అని అడిగింది. ఆవు కళ్ళ ల్లో నీళ్ళు తిరుగుతున్నా, ధైర్యంగా సమాధానము చెప్పింది, "మీరు చేసిన సహాయానికి చాలా ధన్యవాదాలండి –

# రేడియం స్టిక్కర్లు లేకుంటే ట్రాక్టర్ సీజ్

- లైసెన్స్ లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు
- పసర సి. ఐ.,ఎస్. ఐ. హెచ్చరిక"



**ములుగు జిల్లా ప్రతినిధి మే 29(పీపుల్స్ న్యూస్ )**
మండలంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పసర పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ట్రాక్టర్ ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని, లైసెన్స్ లేకుండా ట్రాక్టర్ నడిపితే వాహనాలు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పసర సి.ఐ.పత్తిపాక దయాకర్, ఎస్. ఐ. తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సి.ఐ. దయాకర్ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో ట్రాలీలకు రేడియం స్టిక్కర్లు లేకపో వడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ట్రాలీలు కనిపించక ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో మండలంలోని ట్రాక్టర్ యజమానులందరూ వెంటనే ట్రాలీల వెనుక, పక్క భాగాల్లో నాణ్యమైన రేడియం స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు. స్టిక్కర్లు అతికించిన అనంతరం పోలీస్ స్టేషన్లో తనిఖీ చేయించుకోవాలని సూచించారు.అంతేకాకుండా ట్రాక్టర్ ఓనర్లు, ట్రాక్టర్ నడిపే డ్రైవర్లు వారం రోజుల్లో డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని, లైసెన్సు లేకుండా నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. "ప్రజల ప్రాణాలు కాపాడటమే మా లక్ష్యం. రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని సి.ఐ. దయాకర్, ఎస్. ఐ. తాజుద్దీన్ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ను ప్రజల భద్రత దృష్ట్యా చేపట్టినట్లు వారు వెల్లడించారు.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు,
- రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి
- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/ మే29/(పీపుల్స్ న్యూస్ )**
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ – 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్వైజర్లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 2022లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ :తెలంగాణలో నాలుగేళ్ల క్రితం ఏఈ ఉద్యోగాల్లో చేరిన వారికి హైకోర్టు షాకిచ్చింది.. వారందరికి నోటీసులు జారీ చేసింది. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా ఇంజినీర్లుగా ఉద్యోగాలకు బీటెక్/బీఈ అభ్యర్థుల్ని ఎంపిక చేయడంపై హైకోర్టులు పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై కొలకాని శశికుమార్, మరో 8 మంది హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె శరత్ విచారణ జరిపారు. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించి మొత్తం 787 తాత్కాలికంగా ఎంపికయ్యారని పిటిషనర్ల తరఫు లాయర్ కోర్టుకు వివరించారు. ఉద్యోగాల భర్తీలో 173 మందికి నిర్దేశించిన డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ అర్హత ఉందన్నారు. మిగిలిన 614 మంది కనీస అర్హత లేకుండా 6 ఇంజినీరింగ్ శాఖల్లో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే హైకోర్టు ఇచ్చే ఉత్తర్వులు 614 మందికి వర్తింపజేయాల్సి ఉందన్నారు.'




ఇప్పటికే వీరందరి ఎంపిక పూర్తయింది.. ఈ కేసులో కోర్టు ఇచ్చే ఉత్తర్వులు ఎంపికైన అభ్యర్థులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి వారి వాదనలు వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేము' అని న్యాయమూర్తి చెప్పారు. ఈ మేరకు ఈ వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ శరత్.. 65 మందిని ప్రతివాదులుగా చేర్చడానికి అనుమతించారు. 2022 నోటిఫికేషన్ వివిధ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లలో భర్తీ చేయగా.. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అసిస్టెంట్ ఇంజినీరు, మున్సిపల్ ఏఈ, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌లు.. కనీస అర్హత అయిన డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ లేకుండా బీటెక్/బీఈ డిగ్రీలు లేవన్నారు. ఈ మేరకు 614 మంది తరఫున ఆయా శాఖల్లో ఉన్న 65 మందికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీచేసింది. ప్రతివాదులుగా చేర్చడానికి హైకోర్టు అనుమతించింది.. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జూన్ 25కు వాయిదా వేశారు. మరోవైపు తెలంగాణలో ఈసెట్ ఫలితాలు ఇవాళ మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయని కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాల కిష్టారెడ్డి, ఓయూ వీసీ ఎం కు మార్ తదితరులు ఫలితాలు విడుదల చేస్తారు. పాలిటెక్నిక్, బీఎస్సీ విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ రెండో ఏడాదిలో చేరేందుకు ఈ నెల 15న చారు. దాదాపు 17,870 మంది పరీక్ష రాశారు.

# విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి

హైదరాబాద్, మే 29: మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. విగ్రహాల ఏర్పాటులో అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నియమాలకు విరుద్ధమైన స్థలాలపై ముందుగానే నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో అభ్యంతరాలు చెప్పొద్దని అధికారులకు మంత్రి సూచించారు. దళిత సంఘాల నాయకులపై అనవసరంగా కేసులు పెట్టొద్దని తెలిపారు. అలాగే ప్రజల భావోద్వేగాలను గౌరవించాల్సి ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్, ఫులే, జగ్జీవన్ రామ్ ఆశయాలే ప్రభుత్వానికి మార్గదర్శకమని చెప్పారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అభివర్ణించారు. విగ్రహాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారంపైనే ప్రధాన దృష్టి పెట్టాల్సి ఉందని ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.



# హుజూరాబాద్‌లో ఆధిపత్య పోరు

హుజూరాబాద్(కరీంనగర్): హుజూరాబాద్ మున్సిపాలిటీలో ముసలం ప్రారంభమైంది. గెలిచి మూడు నెలలు దాటకముందే కౌన్సిలర్ల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. రెండు రోజుల క్రితం హుజూరాబాద్ మున్సిపాలిటీ లో 4.5 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ఆమోదానికి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పలు పనులకు అమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత 30 మంది కౌన్సిలర్లలో 19 మంది ఒక ప్రకటన విడుదల చేశారు.కొన్ని పనులకే ఆమోదం తెలిపామని, మిగితా వాటికి తెలపలేదన్నారు. దీంతో మున్సి పాలిటీలో ఏం జరుగుతుందోనని చర్చ నీయాంశంగా మారింది. హుజూరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొన్ని రోజులు సమావేశాలు సాదా సీదా గా




జరిగాయి. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవుల్లో కాంగ్రెస్‌కు చెందిన వారే ఉండగా, వారి మధ్య సయోధ్య లేక పోవడంతో గ్రూప్ రాజకీయాలు తయారయ్యాయి.కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా తోడయ్యారు. వైస్ చైర్‌పర్సన్‌ను వేదికపైకి పిలవకపోవడంతోనే కౌన్సిలర్ల మధ్య విభేదాలు వచ్చాయని పలువురు అనుకుంటున్నారు.

# ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ – చర్లపల్లి జైలుకు తరలింపు


పేట్‌బషీరాబాద్: పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను పోలీసులు మూడో రోజు విచారణ చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అతడిని పలు ప్రశ్నలు అడిగారు. నేటితో భగీరథ్ మూడు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. ఈ నేపథ్యంలో నిందితుడిని మల్కాజ్‌గిరి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు.ఇన్‌స్టా, వాట్సాప్ చాటింగ్ ఆధారంగా : విచారణలో పోలీసులు ప్రధానంగా బాధితురాలితో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అయిన ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించిన వాటిపై ప్రశ్నించినట్లు సమాచారం. ఇందులో ఇప్పటికే కొన్ని ఆధారాలను సేకరించారు. వాటి ఆధారంగానే బండి భగీరథ్‌ను లోతుగా ప్రశ్నించినట్లు



తెలుస్తోంది. కేసు దర్యాప్తు అధికారి డీసీపీ రితిరాజ్, పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ ఆధ్వర్యంలో(పోలీసు కస్టడీ) నిందితుడి పోలీసు విచారణను పూర్తి చేశారు.విచారణలో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ : మే 16వ తేదీన పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్‌ను పేట్‌బషీరా బాద్ పోలీసులు మే 27వ తేదీన చర్లపల్లి జైలు నుంచి కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల విచారణలో భాగంగా తొలిరోజు క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌లోని అనన్య ఫామ్ హౌస్‌కు తీసుకెళ్లారు. నిందితుడు అక్కడ తనను వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు పేర్కొన్న నేపథ్యంలో ఆ రోజు ఏం జరిగిందో వివరాలన్నీ తాజాగా భగీరథ్ నుంచి కూడా సేకరించారు. దాదాపు గంటపాటు ఫామ్‌హౌస్ లో విచారణ చేసిన పోలీసులు కొన్ని కీలక వివరాలు రాబట్టారు. అనంతరం బాలానగర్ లోని కూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తీసుకు వెళ్లి విచారణ చేశారు.రెండోరోజు కూడా భగీరథ్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ అంశాలపై ప్రశ్నించారు. బాధితురాలితో గతంలో చేసిన చాటింగ్ గురించి ప్రధానంగా ప్రశ్నించినట్లు సమాచారం. వాట్సప్, ఇన్?స్టాగ్రామ్, స్నాప్‌చాట్‌లో చేసిన చాటింగ్ గురించి ఆరా తీశారు. బాధితురాలు, ఆమె తల్లి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అనుబంధ ప్రశ్నలు వేశారు. మరోవైపు దర్యాప్తులో భాగంగా పోలీసులు గతంలో బాధితురాలితో తిరిగిన ప్రదేశాల పుటేజ్, కాల్ డేటా ఆధారాలను సేకరించారు.

# రీజినల్ రింగ్ రైలు సర్వే పూర్తి.. ఉత్తర భాగం 174.50 కి.మీ.. 7657 ఎకరాల భూసేకరణ

హైదరాబాద్ :ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి లైడార్ సర్వే పూర్తి అయింది. దీంతో 174.50 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రైలు ఉత్తర భాగం రానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇక ఈ ప్రాజెక్టుకు సంబంధించిన లైడార్ సర్వే పూర్తి కావడంతో.. త్వరలోనే డీపీఆర్‌ను రెడీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఇక ఈ ఉత్తర భాగం కోసం 7657 ఎకరాల భూమిని సేకరించాలని రైల్వే అధికారులు సర్కా ర్‌కు సమాచారం ఇచ్చారు. ఇక ఈ ప్రాజెక్టు భూసేకరణకు రూ.6900 కోట్ల వ్యయం కానుం డగా.. ఆ మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది.ఈ హైదరాబాద్ రీజినల్ రింగ్ రైలు ఉత్తర భాగం డీపీఆర్ (డీటైయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు)ను తయారు చేసేందుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉంది. ఇక రెండో దశలో నిర్మించే రీజినల్ రింగ్ రైల్ దక్షిణ భాగం సర్వేకు మరింత టైమ్ పట్టనుంది. దక్షిణ భాగం




ఎలైన్‌మెంట్‌ను కూడా ఖరారు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. దాని ఆమోదం కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే సర్వే మొదలు కానుందని రైల్వే అధికారులు వెల్లడించారు. దక్షిణ భాగం రింగ్ రైలు డీపీఆర్‌కు 2026 జూన్ తుది గడువుగా మొదట నిర్ణయించగా.. అసలు సర్వే ప్రారంభం కాకపోవడంతో దాని డీపీఆర్ మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది.ఇక ఈ హైదరాబాద్ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు సర్వేకు 2023 జూన్ 21వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఆ తర్వాత రంగంలోకి దిగిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు సర్వే చేసి ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్డుకు కొన్ని ప్రాంతాల్లో పక్క నుంచి.. మరికొన్ని ప్రాంతాల్లో కొంత దూరం నుంచి రింగ్ రైలు ఎలైన్‌మెంట్ ఉండటంతో.. ఈ 2 ప్రాజెక్టులకు, 2 సార్లు భూసేకరణ చేయడం కష్టమవుతుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కలిసి ఇదే విషయాన్ని ప్రస్తావిచారు. రీజినల్ రింగ్ రోడ్డుకు అనుకుని.. రీజినల్ రింగ్ రైలు ఎలైన్‌మెంట్‌ను మార్చాలని కోరడంతో.. పాత ఎలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం ఎలైన్‌మెంట్‌ను సంగారెడ్డి పక్కనే ఉన్న గిర్మాపూర్ నుంచి చౌటుప్పల్ సమీపంలోని తంగడపల్లి వరకు అధికారులు ఖరారు చేశారు. ఈ రీజినల్ రింగ్ రైల్ ఉత్తర భాగం ఎలైన్‌మెంట్ కూడా దాదాపు ఇదే మార్గంలో ఉంటుంది. మధ్యలో మాసాయిపేట, అప్పాయిపల్లి, రాయగిరి రైల్వేస్టేషన్ ప్రాంతాల మీదుగా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. రైల్వే శాఖ గతంలో తయారు చేసిన ఎలైన్‌మెంట్ ప్రకారం ఉత్తరం, దక్షిణం కలిపి మొత్తం 392 కిలోమీటర్ల మేర ఉండనుంది. తాజా సవరణలతో కాస్త తగ్గే అవకాశాలు ఉన్నాయి.

# పవన్ కళ్యాణ్ ఒక ప్యాకేజ్ స్టార్




జడ్చర్ల : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. పవన్ కళ్యాణ్‌ను ఒక ప్యాకేజ్ స్టార్ గా అభి వర్ణించిన ఆయన, భవిష్యత్తులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గనుక ఎక్కువ ప్యాకేజ్ ఇస్తే ఆయనకు కూడా సపోర్ట్ చేయడానికి పవన్ వెనకాడరని ఎద్దేవా చేశారు.ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావును విమర్శించే స్థాయి, అర్హత పవన్ కళ్యాణ్‌కు లేవని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే తెలంగాణకు వచ్చి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావును అరెస్ట్ చేయండి, అప్పుడు ఆయన ఇంటి ముందు అడ్డుగా నేను నిలబడతాను అంటూ పవన్ కళ్యాణ్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డలను ముట్టుకోవాలని ఆంధ్ర నుండి ఎవరైనా ప్రయత్నిస్తే, ఇక్కడ తీవ్ర పరిణామాలు ఉంటాయని, 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం మళ్లీ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకుల తీరుపై మండిపడుతూ.. "మీరంతా ఉండేది, ఆస్తులు సంపాదించుకునేది హైదరా బాద్‌లోనే కదా, మరి అన్ని వేల కోట్లు పెట్టి అమరావతిని ఎందుకు కట్టుకుంటున్నా రు?" అని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరు కోబోమని, రాజకీయాల సరికాదని హితవు పలికాడు.

# మేడ్చల్‌లో నకిలీ జీఓలతో భూ దందా.. ముగ్గురి అరెస్ట్

మేడ్చల్: ఫేక్ జీఓలు, అక్రమ భూ ఒప్పందాల ద్వారా భారీ మోసానికి పాల్పడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిమ్మల రాజేశ్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయి కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు సహా మరికొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గండిపేట సర్వే నంబర్ 18లోని ప్రభుత్వ భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని తమదిగా చూపిస్తూ ఫేక్ జీఓలు తయారు చేసినట్లు దర్యాప్తులో తేలింది. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఈ నకిలీ జీఓలను వైరల్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ప్రభుత్వం భూమిని క్రమబద్ధీకరించినట్లు చెబుతూ ఐదు ఫేక్ జీఓలను సృష్టించిన నిందితులు, ఆ భూమిని ఎకరాకు రూ.3.5 కోట్లకు అమ్మేందుకు కుట్ర చేశారు. ఈ భూమి డీల్‌లో బొల్లా రమేష్, బ్రహ్మానాయుడుతో ఒప్పందం కుదిరినట్లు దర్యాప్తులో బయటపడింది. బొల్లా బ్రహ్మానాయుడు నుంచి నిమ్మల ఫ్యామిలీకి రెండు విడతలుగా డబ్బు ట్రాన్స్‌ఫర్ అయినట్లు



పోలీసులు తెలిపారు. ఒకసారి కోటి రూపాయలు, మరోసారి 25 లక్షలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించారు. మొత్తం భూ లావాదేవీల్లో సుమారు నాలుగు కోట్లు చేతులు మారినట్లు దర్యాప్తులో తేలింది.కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి, బ్యాంక్ పాస్‌బుక్స్, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. చట్టబద్ధ హక్కులు లేకపోయినా ప్రభుత్వ పోరంబోకు భూమిపై హక్కులు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు. హైకోర్టులో తమ భూమే అని నిందితులు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ, అక్టోబర్ 2025లో వాటిని కోర్టు కొట్టివేసినట్లు తెలిపారు. ముందు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

# హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ : సొంతింటిలో నివసించాలనేది అనేకమంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని నగరంలో నివసించే పేదల ఇళ్ల నిర్మాణానికి మరో కొత్త పనికి శ్రీకారం చుట్టింది.హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధి (క్యూర్)లో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లక్ష ఫ్లాట్లను నిర్మించనుంది. దీనిలో భాగంగా పైలట్? ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎల్?ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ. 5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో వీటిని నిర్మించనున్నారు. వివరాల్లోకి వెళితే




కోర్ పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో హౌసింగ్ బోర్డు అఫర్డబుల్ ఫ్లాట్లు నిర్మించనుంది. కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి, తదితర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన విధంగా ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనుంది. జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్లను నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అల్పాదాయ వర్గాలకు 70 వేలు, మధ్యతరగతి ప్రజలకు 30 వేల ఫ్లాట్లు నిర్మిస్తారు.హౌసింగ్ బోర్డు సొంత నిధులతో నిర్మాణం : పైలట్ ప్రాజెక్టులో భాగంగా 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూ ముల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనుంది. ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు సొంత నిధులతోనే ఈ ప్రాజెక్టులు చేపట్టనుంది. ఎల్ఐజీ యూనిట్లలో భూమిని లబ్ధిదారులకు ఉచితంగా కేటాయిస్తా రు. నిర్మాణ ఖర్చులో రూ. 5 లక్షల సబ్సిడీ ఇస్తారు.ప్రాజెక్టు వివరాలు త్వరలో : హౌసింగ్ కమిషనర్, క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఎంపిక చేసి టైటిల్ వివాదాలు, ఈసీ, రోడ్ల సదుపాయం వంటివి ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వే, నోటిఫికేషన్ల జారీ, విధివిధానాల ఖరారు వంటి అధికారాలను హౌసింగ్ బోర్డు వీసీకి ప్రభుత్వం అప్పగించింది. డబల్ బెడ్ రూం ఇళ్ల జీవోకు అనుగుణంగా టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ చేపట్టవచ్చని తెలిపింది. ఇటీవల మంత్రివర్గం తీర్మానం మేరకు గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టుల పూర్తి వివరాలను హౌసింగ్ బోర్డు త్వరలో ప్రకటించనుంది.తొలివిడతలో 1.32 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి : అయితే ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై పలు వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో తొలివిడలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. వాటిని ఇప్పటి వరకు సుమారు 1.32 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాని తెలిపారు. జూన్? నెల పూర్తయ్యేనాటికి ఇంకో 72 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.

# సాధారణ పీఏ ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి



**అమరావతి, మే29:** లిక్కర్ స్కామ్‌లో వైసీపీ నేతలు కోట్ల రూపాయిలు దోచుకున్నారని స్వ చ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ విమర్శించారు. ఈ స్కామ్‌లో వేళ్లన్నీ తాడేపల్లి పెత్తందారుల వైపే చూపిస్తున్నాయని మండి పడ్డారు. గొడ్డలి పార్టీకి౹ా4 పథకం ఉంద న్నారు. అవే.. పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్నర్షిప్‌లని వ్యంగ్యంగా అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జేబులు నింపుకోవడమే గొడ్డలి పార్టీ౹ా4 లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం రాజధాని అమరావతిలో కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ.. 2019–24 మధ్య వైఎస్ జగన్ పీఏ కె.నాగేశ్వర్ రెడ్డి (కేఎన్ఆర్) భార్య ఖాతాలోకి రూ.20 కోట్లు వచ్చాయని ఆరోపించారు. ఓ సాధారణ పీఏ కేఎన్ఆర్ ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి? అని పట్టాభిరామ్ ప్రశ్నించారు. అలాగే బెంగళూరుతో సహా పలు ప్రాంతాల్లో అతడికి ప్లాట్లు ఎలా వచ్చాయని సందేహం వ్యక్తం చేశారు. జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులున్నాయని పట్టాభిరామ్ తెలిపారు.ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పీఏ కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. సిట్ కార్యాలయంలో గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైన ఈ విచారణ రాత్రి వరకు కొనసాగింది. బుధవారం కూడా కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులకు కేఎన్ఆర్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం.2019కి ముందు కేఎన్ఆర్ సాధారణ జీవితాన్ని గడిపారు. అయితే 2019–24 మధ్య వైసీపీ ప్రభుత్వం హయాంలో అతడు వందల కోట్ల రూపాయిలకు అధిపతిగా మారినట్లు సిట్ గుర్తించింది. ఈ సందర్భంగా అతడి ఆస్తుల వివరాలతోపాటు కాల్‌డేటా ఆధారంగా సిట్ అధికారులు విచారణ చేపట్టారు.

# ‘అమరావతి’ హైవే కనెక్టివిటీ పనులు రయ్ రయ్ – ట్రాఫిక్ కష్టాలకు చెక్



**అమరావతి, మే29:**రాష్ట్రాభివృద్ధికి రహదారులే ప్రగతి చక్రాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వం వీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ప్రధానంగా రాజధాని అమరావతి ప్రాంతానికి వచ్చే వివిధ మార్గాలను యుద్ధ ప్రాతిపదికను అభివృద్ధి చేస్తోంది. గుంతలతో అధ్వానంగా మారిన గుంటూరు శివారు నల్లపాడు– అంకిరెడ్డిపాలెం రహదారిని మూడు కోట్ల రూపాయలకుపైగా వ్యయంతో నిర్మిస్తోంది. జాతీయ రహదారి16, జాతీయ రహదారి 544డీలను అనుసంధానం చేసే ఈ రహదారి అందుబాటులోకి వస్తే గుంటూరు నగరానికి ట్రాఫిక్ సమస్య తగ్గనుంది.‘ అమరావతి’ హైవే కనెక్టివిటీ పనులు రయ్ రయ్ – ట్రాఫిక్ కష్టాలకు చెక్ (జుబం)అధిక శాతం గుంటూరు మీదుగానే : రాష్ట్ర నలుమూలల నుంచి రాజధాని అమరావతికి వెళ్లేందుకు వచ్చే వాహనాల్లో అధిక శాతం గుంటూరు నగరం మీదుగానే వెళ్తుంటాయి. గత పాలకుల నిర్లక్ష్యంతో గుంటూరు శివారు నల్లపాడు– అంకిరెడ్డి పాలెం రహదారి వాహనదారులకు ప్రత్యక్ష నరకం చూపింది. సుమారు2 కిలోమీటర్ల రహదారి అంతా గోతులమయం కావడంతో ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే వాహనదారులు భయపడేవాళ్లు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గుంటూరు రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ పనుల్ని వేగంగా పూర్తి చేస్తున్న ప్రభుత్వం నల్లపాడు–అంకిరెడ్డిపాలెం రహదారి పనుల్ని సైతం అంతే వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టింది.నిత్యం వేలాదిమంది రాకపోకలు : నల్లపాడు–అంకిరెడ్డిపాలెం రహదారి అటు చెన్నై–కోల్‌కతా హైవేని ఇటు గుంటూరు– అనంతపురం జాతీయ రహదారిని అనుసంధానం చేస్తోంది. రాయలసీమ, పల్నాడు ప్రాంతం నుంచి వచ్చే వాహనదారులు తెనాలి, రేపల్లె, బాపట్ల, ఒంగోలు, నెల్లూరుకు వెళ్లే వాహనాలు ట్రాఫిక్ సమస్య లేకుండా ఈ మార్గంలో వెళ్లిపోవచ్చు. ఉత్తరాంధ్ర వైపు నుంచి పల్నాడు, రాయలసీమ వైపు వెళ్లే ప్రయాణికులు జాతీయ రహ దారి 16 నుంచి ఈ మార్గంలోనే జాతీయ రహదారి 544డీలోకి ఇబ్బంది లేకుండా వెళ్లిపోవచ్చు.నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగించే ఈ మార్గం నిర్మాణం కోసం జ=ణూ ఇన్నర్ రింగ్ రోడ్డు నాలుగో దశ పనులు పేరిట 3కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. అలాగే సమస్యను ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ట్రాఫిక్‌ను తగ్గించేందుకు రింగ్‌రోడ్లు, బైపాస్‌లు : మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల రింగ్ రోడ్లు, సెమీ రింగ్ రోడ్లు, బైపాస్‌లు నిర్మించాలని కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పట్టణాల్లోని రహదారులు వాహన రద్దీతో కష్టంగా మారుతున్నందున ఆ ట్రాఫిక్‌ను తగ్గించేలా కేంద్రం అమలు చేస్తున్న అర్బన్ డీ–కంజెషన్ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురానికి తొలి సెమీ రింగ్ రోడ్‌ను సాధించింది.కొడికొండ చెక్‌పోస్ట్ నుంచి లేపాక్షి మీదుగా హిందూపురం పెద్దచెరువుకు ఆవలి వైపు మడకశిర, సిర వరకు నేషనల్ హైవే (544ఇ)ని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించారు. దీనివల్ల హిందూపురానికి ఒకవైపు బైపాస్ ఉన్నట్లే అయితే పట్టణ శివారులో కర్ణాటక సరిహద్దులో పారిశ్రామిక ప్రాంతం ఉంది. అటునుంచి వచ్చే వాహనాలన్నీ హిందూపురం లోపలి నుంచి ప్రయాణిస్తున్నాయి.ఇప్పుడు అర్బన్ డీ–కంజెషన్ పాలసీలో భాగంగా ఎన్‌హెచ్–544ఇలో లేపాక్షి నుంచి హిందూపురం మీదుగా పట్టణానికి రెండో వైపు నుంచి రోడ్ నిర్మించి పరిగి సమీపంలో హైవేకి కలుపుతారు. అంటే దాదాపు 20 కి.మీ. మేర సెమీ రింగ్ రోడ్ నిర్మించనున్నారు. ఇప్పటికే హైవేని ఈ సెమీ రింగ్ రోడ్‌ను కలిపితే హిందూపురం చుట్టూరా రింగ్ రోడ్ వచ్చినట్లు అవుతుంది.

# గోదావరిలోకి రోజూ 104 మిలియన్ లీటర్ల వ్యర్థాలు – నిరంతర తనిఖీలకు పవన్ కల్యాణ్ ఆదేశం



**అమరావతి, మే29:**రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకు ని నదిని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ‘స్వచ్ఛ గోదావరి –– పవిత్ర పుష్కరాలు’ లక్ష్యంగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 6 జిల్లాల్లో గల 262 పుష్కర పంచాయతీలను గుర్తించి, వాటిని మురుగురహిత పంచాయతీలుగా మార్చాలని స్పష్టం చేశారు. మురుగు నీరు నేరుగా జీవనదిలో కలవకుండా మున్సిపాలిటీల సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కాలుష్య నివారణ పనుల కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (౹ాజదీ) మంజూరు చేసిన రూ.100 కోట్ల నిధులను వినియోగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గోదావరిని కలుషితం చేస్తున్న రోజువారీ వ్యర్థాల భయంకరమైన గణాంకాలను ఆయన వెల్లడించారు. నదిలోకి ప్రతిరోజూ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు చేరుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజూ గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు గోదావరిలో కలుస్తున్నాయని అదే విధంగా పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్స్ వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందని తెలిపారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కా లుష్యం వీటికి అదనని చెప్పారు.నదిని నిర ంతరం లైవ్ మానిటరింగ్ చేయాలి: పారిశ్రా మిక, ఆక్వా కాలుష్య నివారణకు అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. పర్యవేక్షణ కోసం ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నదిని నిరంతరం లైవ్ మానిటరింగ్ చేయాలని సూచించారు. ఈ బాధ్యతను ‘పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్’కు అప్పగించారు. రాబోయే 2027 మరియు ఆధ్యాత్మిక ఉట్టిపడేలా నిర్వహించడమే ప్రభుత్వ ప్రధాన సంకపారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్స్ వెదజల్లే ల్పమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం పవన్ కల్యాణ్ గోదావరిని సందర్శించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గోదావరిని పరిశీలించిన పవన్ అందులో కలుస్తున్న వ్యర్థాల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దీని గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# పులి సంచారంపై హై అలర్ట్



**అమరావతి:** పోలవరం అడవుల్లో పులి సంచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పులి కదలికలు గుర్తించిన అధికారులు, పులి సమీప గ్రామాల వైపు సంచరిస్తోందని వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హనుమాన్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు.చికిలింత పంచాయతీ పరిధిలోని ఒక పశువుల పాకపై పులి దాడి చేయగా, ఈ ఘటనలో 9 దూడలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అలాగే అడవికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో కూడా పశువులపై దాడి జరిగినట్లు వెల్లడించారు. పులి సంచారంపై ఆధునిక సాంకేతికతతో నిఘా ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర అప్రమత్తత కొనసాగించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ శాఖకు స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు హనుమాన్ బృందాలను పంపాలని కూడా సూచించారు. మొత్తం ఆపరేషన్‌పై ౹ాజఖీ స్వయంగా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనాస్థలికి పంపాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# డంపింగ్ యార్డుల రహితంగా ఏపీని మారుస్తాం



**ఎన్టీఆర్ జిల్లా:** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులో ‘వేస్ట్ టు ఎనర్జీ’ ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ‘ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ప్లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం.ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం.

# వర్షం, గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం - సమస్యలుంటే 1912ను సంప్రదించండి



**అమరావతి, మే29:** రాష్ట్రంలో కొద్ది రోజులుగా వాతావరణ సరళిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రమంతా మండుటెం డలతో అల్లా డుతుండగా, ఇతర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో రాత్రిపూట ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాల కార ణంగా ప్రాంతాల్లో పెద్ద చెట్లు, హోర్డింగులు, విద్యుత్ తీగలు కూలిపోయాయి. ఫలితంగా ఈ భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. వర్షం, బలమైన గాలుల సంయుక్త ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కొంత ఆలస్యం : గురువారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు ప్రాంతమంతటా బీభత్సం సృష్టించా యి. ఫలితంగా ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ ఆలస్యం అవుతోందని అంగీకరించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి గొట్టిపాటి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాలుల తీవ్రతను తట్టుకోలేక చెట్లు, డిస్‌ప్లే హోర్డింగ్‌లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. అయితే మధ్యాహ్నానికల్లా విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరుద్ధరణ పనుల పురోగతిని నిశితంగా పర్యవేక్షించాలని, ప్రతి నిర్దిష్ట పనికి పట్టే సమయాన్ని గమనించాలని ఆయన అధికా రులను ఆదేశించారు. సహాయం కోసం టోల్–ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చు : విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలను కాపాడటానికి ప్రజా భద్రతా సలహాలను జారీ చేయాలని కూడా మంత్రి ఆదేశించారు. ఏవైనా సమస్యలను నివేదించడానికి లేదా సహాయం కోరడానికి ప్రజలు 1912 టోల్–ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు. విజయవాడలో తెగిపడిన విద్యుత్ తీగను తాకి విద్యుదాఘాతానికి గురై మరణించిన హోంగార్డు మృతి పట్ల మంత్రి గొట్టిపాటి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. హోంగార్డు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఒకటి రెండు గ్రామాలు మినహా పూర్తిగా పునరుద్ధరణ : చివరగా తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, బలమైన గాలుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులకు ఆటంకం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. బలమైన గాలులు వర్షాల కారణంగా విద్యుత్ ఫీడర్లు తెగిపడటంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒకటి, రెండు గ్రామాలు మినహా, రెండు గోదావరి జిల్లాల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించామని అధికారులు మంత్రికి తెలియజేశారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా మధ్యాహ్నానికి విద్యుత్‌ను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆయనకు పదవి ఇచ్చారు



**అమరావతి, మే29:**2024 ఎన్నికల సమయంలో తనను నమ్మమని చెప్పిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. ఆ తర్వాత ఎందుకు మాట మార్చారని ప్రశ్నించారు కాపు సంఘాల నేత దాసరి రాము . 2024 ఎన్నికల్లో 21 ఎమ్మెల్యే సీట్లు తీసుకుని 10మంది టీడీపీ వాళ్లను జనసేన పార్టీలోకి తీసుకొచ్చి టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. ఆ సమయంలో తమ అందరి తలలు ఎగిరిపోయా యి, మెదడ్లు పనిచేయలేదన్నారు. ఆ తర్వాత కూడా తాము పవన్ కళ్యాణ్ జోలికి వెళ్లలేదని.. ఆయన ఊసు ఎత్తలేదన్నారు. అయినా సరే పవన్ కళ్యాణ్ కాపు కులాన్ని ఎందుకు తిడుతు న్నారో తెలియడం లేదన్నారు. ఇటీవల జనసేన పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో.. కాపులు ఎన్నికల్లో మద్దతు తెలియజేయలేదని పవన్ కళ్యాణ్ ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. జనసేన పార్టీకి సంబంధించి పొలిటికల్ అఫైర్స్ కమిటీ పదవి కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాదెండ్ల మనోహర్‌కు ఇవ్వొద్దని జేడీ లక్ష్మీనారాయణ , తోట చంద్రశేఖర్ చెప్పినా పవన్ కళ్యాణ్ ఒప్పుకోలేదన్నారు దాసరి రాము. ఆ సమయంలో ఏం జరిగిందో తనకు తెలుసన్నారు. ‘జనసేన పార్టీ పీఏసీ పదవి చాలా పవర్‌ఫుల్ అని.. రెడ్లకు, కమ్మవారికి పార్టీలు ఉన్నాయి.. ఆ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని (నాదెండ్ల మనోహర్) అంత పెద్ద పోస్టులో పెడితే.. పార్టీలో మిగిలినవాళ్లు పనిచేయాలన్నా, ముఖ్యమైన విషయాలు చెప్పాలన్నా ఇబ్బంది’ అవుతుందని ఆ రోజు తోట చంద్రశేఖర్, జేడీ లక్ష్మీనారాయణ సహా అందరూ నేతలు పవన్ కళ్యాణ్‌కు స్వయంగా చెప్పారని రాము వివరించారు.’ఆ పీఏసీ ఛైర్మన్ పదవి మీ దగ్గరైనా పెట్టుకోండి, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వండని పవన్ కళ్యాణ్‌ను జనసేన నేతలు అడిగారు. మేము మీ కింద పనిచేయడానికి పనిచేయడానికి రాలేదని పార్టీ నేతలు అన్నారు. నాదెండ్ల కాకుండా బీసీ, ఎస్సీ,ఎస్టీల్లో ఒకరికి పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వమని తోట చంద్రశేఖర్, జేడీ లక్ష్మీనారాయణతో మరికొందరు కలిసి వెళ్లి అడిగారు. పవన్ కళ్యాణ్ మాత్రం నాదెండ్ల మనోహర్‌కు ఇస్తానని చెప్పారు.. అప్పుడే తోట చంద్రశేఖర్, జేడీ లక్ష్మీరాయణ పార్టీ నుంచి బయటకు వెళ్లారు’ అని రాము చెప్పుకొచ్చారు.’ఇటీవల రాజమండ్రి మీటింగ్‌లో కూడా పవన్ కళ్యాణ్ అదే చెప్పారు. నాదెండ్ల మనోహర్ నాతో ఉంటారు.. ఉండేవాళ్లు ఉంటారు, వెళ్లేవారు వెళతారన్నారు. సొంత పార్టీ నేతలతో అధ్యక్షుడు ఎవ్వైనా ఇలా అంటారా.. టీడీపీవాళ్లు జనసేన పార్టీ వాళ్లను, కాపుల్ని కొడుతున్నారు. మా బాధలు మేం పడుతున్నాం.. ఒక “మాఫియా వ్యవస్థను” ఏర్పాటు చేసుకున్నాయని.. ఎవరైనా పార్టీ తప్పులను ప్రశ్నిస్తే, ఈ సోషల్ మీడియా మాఫియా ద్వారా వారిని వ్యక్తిగతంగా దూషించడం, ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడం వారిని రోడ్డుకు ఈడ్చి భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు వంటి వారు , ప్రశ్నించినా, అడ్రస్ లేని వ్యక్తులతో సోషల్ మీడియాలో తిట్టిస్తున్నారుని మండిపడ్డారు

# మంత్రి చొరవతో 120 ఏళ్ల సమస్యకు చెక్.




**అమరావతి, మే 29:** ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 120 ఏళ్లుగా కొనసాగుతున్న గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు గ్రామ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, శతాబ్ద కాలంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న గ్రామాన్ని ఆ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని 515 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వివరాల్లోకి వెళితే.. క్రీ.శ.1134 నుంచే వట్టిచెరుకూరు గ్రామం ఉనికిలో ఉన్నట్లు వెల్లడైంది. 1931 నుంచే ఈ ఊరు గ్రామపంచాయతీగా కొనసాగుతూ వస్తోంది. గ్రామస్థులు అప్పటి నుంచే పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, 2006లో జరిగిన ఆర్ఎస్ఆర్ నమోదులో పొరపాటున గ్రామాన్ని ‘ఊరి ముందరి చెరువు’గా పేర్కొన్నారు. అనంతరం 2008లో రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ(1)(బి) కింద మొత్తం గ్రామాన్ని నిషేధిత జాబితాలో చేర్చారు.

# సిద్ధరామయ్య రాజీనామాను ఆమోదించిన గవర్నర్- ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం



**కర్ణాటక:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించారు. గవర్నర్ మధ్యప్రదేశ్ పర్యటనలో ఉండటంతో లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య గురు వారం మధ్యాహ్నం తన రాజీనామా లేఖను గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు అందజేశారు. అనంతరం అర్ధరాత్రి బెంగళూరుకు చేరుకున్న గవర్నర్ శుక్రవారం ఉద యం అధికారికంగా రాజీనామాను ఆమోదించారు. అదే సమయంలో సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రివర్గాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు గవర్నర్ లోక్‌భవన్ నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు సిద్ధరామయ్య తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) కింద నాకు ఉన్న అధికారాలను ఉపయోగించి, నేను, కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాను ఆమోదించి , ఆయన నేతృత్వంలోని మంత్రివర్గాన్ని తక్షణమే రద్దు చేశాను. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా కొనసాగుతారు" అంటూ అధికారిక ఉత్తర్వులో పేర్కొన్నారు గవర్నర్. కాంగ్రెస్ అగ్రనాయకులతో భేటీఇదిలా ఉండగా, సిద్ధరామయ్య పలువురు సీనియర్ నేతలతో కలిసి ఢిల్లీకి వెళ్లగా, కాంగ్రెస్ అగ్రనాయకులతో భేటీ అయ్యారు. కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి ఎంపికతో పాటు కొత్త మంత్రివర్గ కూర్పుపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారని వర్గాలు తెలిపాయి. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్, ఏఐసీసీ కర్ణాటక ఇన్‌చార్జి రణదీప్ సుర్జేవాలా పార్టీ అగ్ర నాయకత్వంతో చర్చలు జరిగాయి. సమావేశంలో రాజ్యసభ ఎన్నికల అభ్యర్థులు, ఎమ్మెల్సీ స్థానాలకు పేర్లు ఖరారు చేయడంతో పాటు కొత్త మంత్రివర్గ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. నలుగురు ఉప ముఖ్యమంత్రుల నియామకం!సి ద్ధరామయ్య కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రులకు డీకే శివకుమార్ నేతృత్వంలోని కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వంలో సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను కాపాడేందుకు నలుగురు ఉప ముఖ్యమం త్రులను నియవించవచ్చని పార్టీ వర్గాలు సూచించాయని సమాచారం. అలాగే సిద్ధరామ య్య రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామనే సంకేతం ఇచ్చేలా ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్రకు కేబినెట్‌లో చోటు కల్పించి కీలక శాఖ అప్పగించే రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామనే వకాశాలున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం తేదీని ఇవాళే ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కర్ణాటకలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ రెండు స్థానాలను సులభంగా గెలుచుకునే స్థితిలో ఉండగా, మూడో స్థానంపైనా ఆధిక్యం సాధించే అవకాశమున్నట్లు సమాచారం. ఎ ాతావరణం కారణంగా జైపూర్‌లో సిద్ధరామయ్య మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల ప్యానెల్‌ను రణదీప్ సుర్జేవాలా అధిష్ఠానానికి సమర్పిం చనుండగా, మల్లికార్జున ఖర్గేను మళ్లీ రాజ్యసభకు పంపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలోని ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సంభావ్య అభ్యర్థుల జాబితాను కూడా పార్టీ అధిష్ఠానానికి అందించనున్నారు. ఇదిలా ఉండగా, డీకే శివకుమార్ గురువారం అర్ధరాత్రి ఢిల్లీలోని చాణక్యపురిలో ఉన్న కర్ణాటక భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, "ఈరోజు వాతావరణం చాలా దారుణంగా ఉంది. మా సీఎం జైపుర్‌లో దిగారు. తీవ్ర గాలివానల వల్ల విమాన ప్రయాణంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది" అని తెలిపారు. మరోవైపు జైపుర్‌లో మాజీ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, య, రణదీప్ సుర్జేవాలాలను విమానాశ్రయంలో కలిశారు. అనంతరం సిద్ధరామయ్య 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ "జైపుర్ విమానాశ్రయంలో మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌ను ఆత్మీయంగా కలిశాను" అని పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై దృష్టి పెట్టిన ఆర్బీఐ!



**న్యూఢిల్లీ:** పాలిమర్ లేదా ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిసింది. రోజు రోజుకూ కరెన్సీ డిమాండ్ పెరుగుతున్న నేప థ్యంలో. పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టేందు కు ఆర్బీఐ ప్లాన్ వేసింది. ఇటీవల పాట్నా, ముంబైలో జరిగిన ఆర్బీఐ బోర్డు సమావేశాల్లో పాలిమర్ నోట్ల గురించి చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పాలిమర్ లేదా ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టేందుకు విస్తృతంగా చర్చించారు. పాలిమర్ నోట్లకు ఎక్కువ సెల్ఫ్ లైఫ్ ఉంటుందని, తయారీ కోసం తక్కువ ఖర్చు అవుందని తయారీ కోసం తక్కువ ఖర్చు అవుందని భావిస్తున్నారు. సంప్రదాయకర కాగితం కరెన్సీ తయారీకి ఎక్కువ ఖర్చు అవుతుంది. అంతేకాకుండా పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పేపర్ నోట్ల కన్నా.. పాలిమర్ నోట్ల తయారీకి తక్కువ ఖర్చు అవుతుంది. ఏటీఎంల ద్వారా కూడా ఈజీగా పాలిమర్ నోట్లను పంపిణీ చేయవచ్చు అన్న ఆలోచనలో ఆర్బీఐ ఉంది. పాలిమర్ కరెన్సీ నోట్లకు చెందిన పైలట్ ప్రాజెక్టును ఆర్బీఐ త్వరలో ప్రకటించనున్నది. పేపర్ మనీ ప్రింటింగ్ కోసం అయ్యే ఖర్చు బాగా పెరిగిపోయిందని, 5101.4 కోట్ల నుంచి 6,372.8 కోట్లకు ఆ ఖర్చు చేరుకుందని ఇటీవల ఆర్బీఐ వార్షిక నివేదికలో పేర్కొన్నది. బ్యా ంక్ నోట్ల ప్రింటింగ్ కోసం డిమాండ్ పెరగడం వల్ల ఖర్చు పెరిగినట్లు నివేదికలో తెలిపారు. ఇక పాడైన, పాతబడిపోయిన, చిరిగిన పేపర్ కరెన్సీ నోట్ల సంఖ్య కూడా పెరిగిపోయింది. 2025 వార్షిక సంవత్సరంలో సుమారు 23.8 బిలియన్ల చిరిగిన నోట్లను రద్దు చేశారు. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 12.3 శాతం అధికం. 2024 వార్షిక సంవత్సరంలో సుమారు 21.24 బిలియన్ల చిరిగిన కరెన్సీ నోట్లను రద్దు చేసినట్లు తెలిసింది. 500, 100 నోట్లు ఎక్కువగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. 1988లో తొలిసారి ఆస్ట్రేలియా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టింది. 1996 నాటికి ఆ దేశం పూర్తి స్థాయిలో పాలిమర్ నోట్లను వినియోగంలోకి తెచ్చింది. ఇక కెనడా 2011లో పాలిమర్ కరెన్సీ నోట్లను తెచ్చింది. అయితే పేపర్ కన్నా పాలిమర్ బెటర్ అని కెనడా అనేక విశ్లేషణలు చేసింది.

# భారత్‌లోకి ఎలా వచ్చారో చెప్పిన బంగ్లాదేశీ అక్రమ వలసదారులు



**కోల్‌కతా, మే 29:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బంగ్లాదేశీ అక్రమ వలసదారుల కంటిమీద కునుకు లేకుండా పోయింది. అరెస్ట్‌ల భయ ంతో అక్రమ వలసదారులు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే నిత్యం వందల మంది సరిహద్దు ప్రాంతాలు, ఇండియా నుంచి బంగ్లా దేశ్‌కు వెళ్లే మార్గాలకు చేరుకుంటున్నారు. ఇం డియా టుడే కథనం మేరకు.. బంగ్లాదేశ్ తిరిగి వెళ్లిపోవటానికి ప్రయత్నిస్తున్న అక్రమ వలస దారులు మీడియాతో మాట్లాడుతూ దేశంలోకి ఎలా వచ్చారో చెప్పారు. కొంతమంది తాము నదు లు దాటి భారత దేశంలోకి ప్రవేశిం చామని చెప్పారు. మరి కొంతమంది తాము మధ్యవర్తుల ద్వారా ఇండియాలోకి వచ్చామన్నారు. చీకటిలో సరిహద్దులు దాటి దేశంలోకి ప్రవేశించామని తెలిపారు. మధ ్యవర్తుల సాయం ఉంటే 10 నిమిషాల్లో దేశం లోకి ప్రవేశించవచ్చని ఓ అక్రమ వలసదారుడు మీడియాకు తెలిపాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో పని చేసే కొంతమంది కార్యకర్తల సాయంతో తాము భారత దేశంలోకి వచ్చామని, వారే తమకు అన్ని డాక్యుమెంట్లు తయారు చేసి ఇచ్చారని వెల్లడించారు. ఆ డాక్యుమెంట్ల కారణంగా తాము భారత్‌లో పలు పథకాల ద్వారా డబ్బులు పొందామని, ఓట్లు కూడా వేశామని చెప్పారు. బంగ్లాదేశ్‌లోని కుస్తియా జిల్లాకు చెందిన ఓ కార్పెంటర్ మాట్లాడుతూ.. 'నేను ఇండియాలోకి రావడానికి మధ్యవర్తికి 7 నుంచి 8 వేల రూపాయలు ఇచ్చాను. ఆ మధ్యవర్తి బీఎస్‌ఎఫ్ కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటాడు. రాత్రి పూట బీఎస్‌ఎఫ్ సిబ్బంది లేని సమయంలో పెద్ద సంఖ్యలో జనాలను ఇండియాలోకి పంపుతాడు' అని చెప్పాడు. తాను ఏజెంట్‌కు 20 వేల రూపాయలు ఇచ్చి భారత్‌లోకి వచ్చానని బెంగళూరులో ఉంటున్న ఓ అక్రమ వలసదారుడు మీడియాతో చెప్పాడు.

# సిద్ధరామయ్యపై డీకే శివకుమార్ ప్రశంసల జల్లు- సీఎం మార్పు వేళ ఆసక్తికర పోస్ట్



**కర్ణాటక:** మాజీ సీఎం సిద్ధరామయ్య నిలకడ, పట్టుదల, సామాజిక న్యాయానికి నిదర్శనమని డిప్యూ టీ సీఎం డీకే శివకుమార్ కొనియాడారు. కర్ణాటక సీఎం పీఠాన్ని శివకుమార్ అధిరోహించనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో సిద్ధరామయ్య రాజకీయ ప్రస్థానాన్ని, నాయకత్వాన్ని ప్రశంసించారు. "దేవుడు వరాలు లేదా శాపాలు ఇవ్వడు. ఆయన కేవలం అవకాశాలు మాత్రమే ఇస్తాడు. ఆ అవకాశాలను మనం ఎలా ఉపయోగించుకున్నామన్నదే ముఖ్యం. సిద్ధరామయ్య జీవితం ఆ ఆలోచనకు అత్యుత్తమ ప్రతిబింబం. మైసూరులోని ఒక సాధారణ గ్రామం నుంచి కర్ణాటక ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని నడిపించే స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం, ఆయన నిలకడకు (రిసిలియెన్స్), పట్టుదల, సామాజిక న్యాయం పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది."- డీకే శివకుమార్, కర్ణాటక డిప్యూటీ సీఎంసిద్ధరామయ్యకు కృతజ్ఞ లుముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. "సిద్ధరామయ్య చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కర్ణాటక చరిత్రలో నిలిచిపోతాయి. ఆయన ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తప్పుకుంటున్న తరుణంలో, కర్ణాటక ప్రజలకు ఆయన అందించిన సుదీర్ఘ సేవలకు, నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన పట్ల నాకున్న గౌరవాన్ని తెలియజేస్తున్నాను. ఆయన పదవీ కాలంలో చేపట్టిన పలు ప్రజాసంక్షేమ పథకాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం కర్ణాటక వృద్ధి చరిత్రలో ముఖ్యమైన అధ్యాయాలుగా నిలిచిపోతాయి. దాదాపు ఐదు దశాబ్దాల ప్రజా జీవితంలో, ప్రజల కేంద్రంగా సాగిన పాలన, సమగ్ర నాయకత్వం ద్వారా ఆయన మన రాష్ట్ర రాజకీయ, సామాజిక నిర్మాణాన్ని తీర్చిదిద్దారు" అని శివకుమార్? పేర్కొన్నారు. 2020లో తనకు కర్ణాటక ప్రదేశ్? కాంగ్రెస్? కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి సిద్ధరామయ్య తనకు అండగా నిలిచారని శివకుమార్ పేర్కొన్నారు. ఆయనతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేయడం ఒక విశేష గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఆ నాయకుడి అనుభవం, రాజకీయ దూరదృష్టి నుంచి తాను నిరంతరం నేర్చుకుంటునే ఉన్నాన ని శివకుమార్ అన్నారు. పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలంటూ శివకుమార్? చెబుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఓ సామెత చెప్పినట్లు, మీరు వేగంగా నడవాలనుకుంటే ఒంటరిగా నడవండి. మీరు చాలా దూరం నడవాలంటే కలిసి నడవండి. కర్ణాటక ప్రజల కోసం ఈ ప్రయాణాన్ని కలిసి ముందుకు తీసుకెళ్లడానికి నేను ఎదురుచూస్తున్నాను" అని అన్నారు. కర్ణాటకలో అత్యంత సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా సేవలందించిన సిద్ధరామయ్య గురువారం తన పదవికి రాజీనామా చేశారు. కర్ణాటక గవర్నర్ థావర్?చంద్ గెహ్లోత్? ఆ రాజీనామాను ఆమోదించి, ఆయన నేతృత్వంలోని మంత్రివర్గాన్ని రుద్దు చేశారు. తదుపరి ఏర్పాట్లు జరిగే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఆయనను నియమించారు. ప్రస్తుతం డీకే శివకుమార్, సిద్ధరామయ్య ఇద్దరూ ఢిల్లీలోనే ఉండడం గమనార్హం. మంత్రి పదవులు కావాలని డిమాండ్? ఈ కీలక తరుణంలో కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన ఏడుగురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఒక లేఖ సమర్పించారు. అందులో వారు తమ జిల్లాకు చెందిన నాయకులకు 3 మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్? కులాల కోటా కింద బంగారపేట ఎమ్మెల్యే ఎస్?ఎన్? నారాయణ స్వామికి, జనరల్ కోటా కింద మాలూరు ఎమ్మెల్యే నంజేగౌడ, కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్?లకు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగుతున్న తరుణంలో కోలార్ నేతల నుంచి ఈ డిమాండ్ రావడం గమనార్హం.

# రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'- హైకోర్టుల్లో విచారణల జాప్యంపై సుప్రీం




**న్యూఢిల్లీ:** హైకోర్టుల్లో విచారణలు, తీర్పుల్లో జాప్యంపై సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసిం ది. రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3 నెల ల్లోపు వెలువరించాలని ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో నిర్ణయాలు మరింత వేగంగా తీసుకోవాల్సిన అవసరం ఉం దని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మా సనం ఉద్ఘాటించింది. బెయిల్ దరఖాస్తులకు సంబంధించి కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బెయిల్ దర ఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. ఒకవేళ తీర్పును రిజర్వ్ చేస్తే, మరుసటి రోజు కచ్చితంగా తీర్పు ను వెలువరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్దేశించింది. ఖైదీల విడుదలకు సంబంధించి పలు నిబంధనలు విధించింది. బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పం పాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొ ంది. ఆ ఉత్తర్వులు అందిన వెంటనే, విచార ణలో ఉన్న నిందితులను లేదా దోషులను సాధ్య మైనంత వరకు అదే రోజు లేదా మరుసటి రోజు జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశిం చింది. బెయిల్ ఉత్తర్వుల అమలుపై ట్రయల్ కోర్టు హైకోర్టుకు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. కాగా, తాము జారీ చేసిన ఆదేశాల ఉద్దేశం ఏ ప్రత్యేక న్యాయ మూర్తిపై నా, హైకోర్టు తీర్పుపైనా నిందలు వేసేందుకు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. "ఝార్ఖండ్ హైకోర్టు తీర్పును 10 మంది దోషులపై కేసులను క్రిమినల్ అప్పీళ్ల కోసం రిజర్వ్ చేయడంతో ఈ విచారణ ప్రారంభమైంది. ఇలా మూడేళ్ల వరకు దీనిపై తీర్పులు వెలువడలేదు. దీంతో తీర్పు వెలువరించాలంటూ సుప్రీంకోర్టు లో ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా, వెంటనే వారం రోజుల్లోనే ఝార్ఖండ్ హైకోర్టు 75 తీర్పులను వెలువరించింది. ఈ క్రమంలోనే దీనిని పెద్ద సమస్యగా భావించిన సుప్రీంకోర్టు, తీర్పుల జారీలో న్యాయ జాప్యాన్ని పరిష్కరించడానికి అన్ని పనితీరును క్లుప్తంగా సమీక్షించింది. ఆ తర్వాత, అన్ని హైకోర్టుల నుంచి సమాచారం స్వీకరించింది. దీనికి అన్ని హైకోర్టులు చాలా సహకరించాయి. చివరకు ఈ రోజు జాప్యాన్ని పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేశాయి. అలాగే వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. తీర్పులను రిజర్వ్ చేసిన మూడు నెలల్లోపు వాటిని వెలువరించడానికి హైకోర్టులు ప్రయత్నించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ విషయాలతో సహా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా హైకోర్టులను ఆదేశించింది. పిటిషన్ దారులు కూడా పారదర్శకతను కోరుకుంటున్న క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన తేదీని తమ వెబ్‌సైట్లలో ప్రదర్శించాలని హైకోర్టులను ఆదేశించింది. తీర్పు, తీర్పు వెలువరించిన తేదీ, తీర్పును అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఈ తీర్పు న్యాయ పంపిణీ వ్యవస్థలో ఎంతగానో దోహదపడుతుందని నేను భావిస్తున్నాను."

# ఇండియాలో నాకు ఫాలోవర్లు ఎక్కువే: బెంజిమన్ నెతన్యహూ




**న్యూఢిల్లీ:** ఇండియాలో తనకు మద్దతు ఎక్కువగా ఉందని, ఫాలోవర్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ( తెలిపారు. ఇజ్రాయి ల్, ఇండియా మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఆయన మాట్లాడారు. ప్రాంతీయ వ్యూహాత్మకం, కూటమి, టెక్నాలజీ వృద్ధిపై ఆయన ఓ మీటింగ్‌లో మాట్లాడుతూ.. భారత్ తమకు కీలకమైన భాగస్వామి అన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలు ఇజ్రాయిల్‌ను వేరుగా చూస్తున్నాయని ఆరోపించారు. కానీ భారత్‌లో మాత్రం తమకు మంచి గుర్తింపు ఉన్నట్లు నెతన్యహూ చెప్పారు. భారత్‌లో ఇజ్రాయిలీలకు అమితమైన ప్రేమ ఉందని, నిజంగా ఎక్కువగా అభిమానిస్తారని, ఇతర దేశాల కన్నా ఇండియాలో తనకు ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నట్లు నెతన్యహూ తెలిపారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రాంతీయ శక్తులతో స్నేహ హస్తాన్ని చాచేందుకు ఇజ్రాయల్ ప్రయత్నిస్తున్నది. ఈ సందర్భంగా నెతన్యహూ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. భారత్‌ను గొప్ప శక్తిగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యా పోల్చారు. పశ్చిమాసియా దేశాలతో ఉన్న పరిస్థితిని మరింత బలోపేతం చేయాలన్నారు. వివిధ దేశాలతో భాగస్వామ్యాన్ని పంచుకోవాలని భావిస్తున్నామని, భారత్ లాంటి గొప్ప శక్తివంతమైన దేశంతో మరింత విశిష్టమైన బంధాన్ని ఏర్పర్చుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# కల్తీ మద్యం సేవించి 12 మంది మృతి



**ముంబై:** కల్తీ మద్యం సేవించి 12 మంది మరణించారు. అస్వస్థత చెందిన మరి కొందరి వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉన్నది. కల్తీ మద్యానికి సంబంధించి 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ( మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పూణే, పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు కల్తీ మద్యం తాగారు. తీవ్ర అస్వస్థతకు గురై 12 మంది మరణించారు. పింప్రి-చించ్వాడ్‌లోని ఫుగెవాడి ప్రాంతంలో ఏడుగురు, హడప్సర్‌లోని ససనే నగర్, కాలేపడల్ ప్రాంతానికి చెందిన మరో ఐదుగురు చనిపోయారు. అనారోగ్యం పాలైన మరికొందరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ సంఘటనపై స్పందించారు. సమగ్ర విచారణ చేయాలని పూణే, కమిషనర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కల్తీ మద్యం నెట్‌వర్క్‌ను అధికారులు గుర్తించారని, దీంతో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశమున్నదని వివరించారు.

# పేలిపోయిన న్యూ గ్లెన్ రాకెట్ ఎక్స్ వేదికగా స్పందించిన బ్లూ ఆరిజిన్



**అమెరికా:** ఫ్లోరిడాలోని కేప్ కెనవరల్‌లో గురు వారం నాడు బ్లూ ఆరిజిన్‌కు చెందిన న్యూ గ్లెన్ రాకెట్ పేలిపోయింది. ప్రయోగ వేదిక నుంచి అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. అయితే, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని బ్లూ ఆరిజిన్ సంస్థ తెలిపింది. హాట్ ఫైర్ పరీక్ష సమయంలో అసాధారణ పరిస్థితిని ఎదుర్కొన్నామని.. సిబ్బంది అందరూ సురక్షితంగానే ఉన్నారని ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. న్యూ గ్లెన్ రాకెట్ లాంచింగ్‌కు సిద్ధంగా ఉండగా కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. అయితే, ఆకాశంలోకి దూసుకెళ్లాల్సిన క్షణాలకు ముందే రాకెట్ దిగువ భాగం నుంచి దట్టమైన పొగ వచ్చింది. క్షణాల వ్యవధిలోనే పేలుడు సంభవించి భారీ అగ్నిగోళం ఏర్పడింది. దీంతో ప్రయోగ వేదిక మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంపై బ్లూ ఆరిజిన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ స్పందించారు. 'ఇది చాలా కఠినమైన రోజు. అవసరమైన ప్రతిదాన్ని మళ్లీ నిర్మించి, తిరిగి ప్రయోగాలకు సిద్ధమవుతాం. అంతరిక్ష ప్రయాణం కోసం ఈ ప్రయత్నం విలువైనదే' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మరోవైపు ఈ ఘటనపై స్పేస్ ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ స్పందించారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. న్యూ గ్లెన్ పేలుడుపై ఫ్లోరిడాకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు మైక్ హారిడోపోలోస్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించి నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్‌తో తాను సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు

# కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు

కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్- బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజీవ్రాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ది పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పుడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత మిణుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్దాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ది జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేకపోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 -52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పుకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం



కొనసాగాయి. కానీ ఇప్పుడదంతా గత వైభ వం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు.

ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పుడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి. మొత్తంగా ఇప్పుడు కమ్యూనిస్టుల భవిష్యత్ ఏంటన్నది కాలమే చెప్పాలి. పినరయ్ విజయ్ లాంటి వారు కూతురుకు మేలు చేయడం కోసం అవినీతి బురద తొక్కడం కూడా కాల వైచిత్రమే.

# సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

**• వారు కూడా మనుషులే అని గుర్తించాలి • లైంగిక వృత్తిలో ఉన్నవారికి ఆధార్ కార్డులు ఇవ్వాలి • సుప్రీం కోర్టు స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ,మే29:**స్వచ్ఛందంగా ప్రాస్టిట్యూషన్‌ను ఎంచుకోవడం, మానవ అక్రమ రవాణా బారినపడి సెక్స్ వర్క్‌లోకి దిగడం మధ్య స్పష్టమైన తేడా ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టపూర్వకంగా సెక్స్ వర్క్ చేసే వయోజనులను వేధించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెక్స్ వర్కర్లకు చట్టపరంగా సమాన రక్షణ ఉండాలని పేర్కొంది. దాడుల సమయంలో వారి గుర్తింపును వెల్లడించొద్దని మీడియాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది. స్వచ్ఛందంగా సెక్స్ వర్క్‌ను ఎంచుకున్న వారికి, మానవ అక్రమ రవాణా ముఠాల బారిన పడి ఈ రొంపిలో కూరుకుపోయిన బాధితులకు మధ్య తేడాను గుర్తించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం లైంగిక వృత్తిలో తల్లి ఉందనే ఏకైక కారణంతో ఆమె నుంచి బిడ్డను బలవంతంగా వేరు చేయలేరని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలు ప్రసారం చేయడం నేరమని పేర్కొంది. నివాస ధ్రువీకరణ పత్రాలు లేకపోయినప్పటికీ సెక్స్ వర్కర్లందరికీ తక్షణమే ఆధార్ కార్డులు జారీ చేయాలని కూడా ఆదేశించింది. స్వచ్ఛందంగా ఈ మార్గాన్ని ఎంచుకున్న వారిని వదిలి, మహిళలు, మైనర్లను అక్రమ రవాణా చేసే మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది.

# వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ల విస్తరణ

**కొత్తగా మరో ఆరు ప్లాంట్ల ఏర్పాటు**

**పురపాలక మంత్రినారాయణ వెల్లడి**

**విజయవాడ,మే29:**ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులో 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఎ÷-లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ఎ÷-లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం. ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. విజయవాడలో ఉన్న ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.9.45 కోట్లతో ఉన్నతీకరిస్తోంది. మొత్తం ఐదు ప్లాంట్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులు. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపకల్పన చేశాం. ఒక్కో నూతన ఎ÷-లాంట్‌కు రూ.12.60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందుకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూర్చనున్నారు. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తాం. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా కీలక అడుగు వేశాం. డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించేందుకు సీబీజీ ఎ÷-లాంట్లు దోహదపడతాయి. పట్టణ ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రాజెక్టుగా సీబీజీ ఎ÷-లాంట్లు ఉపయోగపడతాయి. దీర్ఘకాలిక పర్యావరణ, ఆర్థిక సుస్థిరతకు ఈ ప్రాజెక్ట్ భరోసా ఇస్తుంది. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సీబీజీ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడమే కూటమి ప్రభుత్వ విధానం' అని మంత్రి పేర్కొన్నారు.



# కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్

**200 ఇంటర్ సిటీ రైళ్ల తయారీకి రంగం సిద్ధం**

**ప్రధాని మోడీ, మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు**

**హైదరాబాద్,మే29:** కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ ఇంటర్‌సిటీ రైళ్లు 20 కోచ్‌ల కాన్ఫిగరేషన్‌తో, ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్, సురక్షితమైన కోచ్ డిజైన్ వంటి ఆధునిక సదుపాయాలను కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వీటిని సాధారణంగా సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాల్లో నడిపిస్తారని తెలిపారు. అలాగే ప్రతి ట్రిప్‌లో చాలా స్టాప్‌లు ఉంటాయని



కేంద్ర మంత్రి చెప్పారు.ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఇవి తమ సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. అలాగే ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# అక్రమ వలసదారులకు మమత చేయూత

**• తృణమూల్ నేతలో ఊతకర్ర అందించిన వైనం**

**• సరిహద్దు వెంట అక్రమ వలసదారులు పరుగు**

**కోల్‌కతా,మే29:** మమతా బెనర్జీ కాలం నాటి అక్రమాలు తన్నుకు వస్తున్నాయి. ముఖ్యంగా బంగాదేశ్ చొరబాటు దారులను ఎలా కాపాడారో కూడా అర్థం అవుతోంది. అలాగే చొరబాటు దారులకు గేట్లు బార్లా తెరిచారు. ఈ విషయం ఇప్పుడు కళ్లకు కనపడుతోంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బంగ్లాదేశీ అక్రమ వలసదారుల కంటిమీద కునుకు లేకుండా పోయింది. అరెస్టుల భయంతో అక్రమ వలసదారులు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే నిత్యం వందల మంది సరిహద్దు ప్రాంతాలు, ఇండియా నుంచి బంగ్లాదేశ్‌కు వెళ్లే మార్గాలకు చేరుకుంటున్నారు. ఇండియా టుడే కథనం మేరకు.. బంగ్లాదేశ్ తిరిగి వెళ్లిపోవటానికి ప్రయత్నిస్తున్న అక్రమ వలసదారులు మీడియాతో మాట్లాడుతూ దేశంలోకి ఎలా వచ్చారో చెప్పారు. కొంతమంది తాము నదులు దాటి భారత దేశంలోకి ప్రవేశించామని చెప్పారు. మరి కొంతమంది తాము మధ్యవర్తుల ద్వారా ఇండియాలోకి వచ్చామన్నారు. చీకటిలో సరిహద్దులు దాటి దేశంలోకి ప్రవేశించామని తెలిపారు. మధ్యవర్తుల సాయం ఉంటే 10 నిమిషాల్లో దేశంలోకి ప్రవేశించవచ్చని ఓ అక్రమ వలసదారుడు మీడియాకు తెలిపాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో పని చేసే కొంతమంది కార్యకర్తల సాయంతో తాము భారత దేశంలోకి వచ్చామని, వారే తమకు అన్ని డాక్యుమెంట్లు తయారు చేసి ఇచ్చారని వెల్లడించారు.

# మీ భర్తదే పెత్తనమా – ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని 'ొూశ్రీజూష్ఖు ఎబంఝఅస' అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట!

ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం!

ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఁ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఝ వాఅవ మీఖఎవ ఘఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.

అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీూఖీ250= వీశీశీ3-ంజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

### గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

### దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

### కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

### గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని

ద

### దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

### గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

### పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

### ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం

కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**


కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ



నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్ఠం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్ఠమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శుక్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్ఠించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్థిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమ: అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.

**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

# ఎండల్లో ఉపాధి కూలీలకు అండగా కాసాని దంపతులు

**– నారాయణపురంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**
**– వీడియో కాల్ ద్వారా కూలీలకు జాగ్రత్తలు సూచించిన కాసాని నాగ శేషా పద్మ**



**అశ్వారావుపేట, మే 29:** భగ్గుమంటున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు చల్లని ఉపశమనం కలిగించేందుకు బీఆర్ఎస్ పార్టీ మండల కీలక నాయకులు కాసాని నాగ శేషా పద్మ -- చంద్రమోహన్ దంపతులు ముం దుకు వచ్చారు. వారి సౌజన్యంతో అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు చేరుకున్న నాయకులు కూలీలకు స్వయంగా మజ్జిగ ప్యాకెట్లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండుతున్న ఎండల్లో శ్రమిస్తున్న కార్మికులకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం పట్ల కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కాసాని నాగ శేషా పద్మ వీడియో కాల్ ద్వారా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కూలీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తాము అందుబాటులో ఉంటామని తెలిపారు.
మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ పట్ల నారాయణపురం ఉపాధి హామీ కూలీలు కాసాని నాగ శేషా పద్మ -- చంద్రమోహన్ దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, జక్కుల రాంబాబు, నారం అనురాధ, చందా కుమారస్వామి, చిన్నంశెట్టి వెంకట నరసింహం, కలపాల మంగరాజు, కాటూరి నాగేశ్వరరావు, వడ్లనపు కోటేశ్వరరావు తదితరులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**– సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు**



**దమ్మపేట, మే 29:**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్, ధరలను వెంటనే ఉపసంహ రించుకోవాలని, దేశ ప్రజలపై పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ దమ్మపేట మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పందూరి వీరబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 నుంచి మే 25 వరకు 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు.4 విడతలుగా పెట్రోల్ పై 7 రూపాయల 38 పైసలు, డిజిల్ పై 7 రూపాయల 52 పైసలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల పై మోయలేని భారాలు మోపిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు, ఇతర ధరలు పెరిగి సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ధర్నా అనంతరం ఎమ్మార్వోకి మెమోరాండం ఇవ్వటం జరిగింది
ఈ కార్యక్రమంలో నాయకులు పందూరి వీరబాబు, సోయం లక్ష్మయ్య, కుంజ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# చింతచెట్టెక్కి చింతచిగురు కోస్తూ.. వృద్ధురాలి ఆత్మగౌరవ పోరాటం!





**దమ్మపేట, మే 29:**రెక్కాడితే గాని డొక్కాడని పేదరికం ఒకవైపు... వయసు పైబడి శరీరం సహకరించని వృద్ధాప్యం మరోవైపు... అయినా సరే, ఎవరికీ భారం కాకూడదనే ఆత్మగౌరవం ముందు ఆ కష్టాలన్నీ చిన్నబోయాయి. "నడుం వంగిపోతేనేం... నా సంకల్పం వంగలేదు" అంటూ ఎనభై ఏళ్ల వయసులోనూ ఆకాశమంత ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామానికి చెందిన ముసుగు సుశీలమ్మ కథ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.?సాధారణంగా ఈ వయసులో ఎవరిపైనో ఆధారపడి జీవించడం చూస్తుంటాం. కానీ సుశీలమ్మ రూటే వేరు. ఆమె వయసు ఎనిమిది పదులు దాటింది, నడుం వంగిపోయింది, సరిగ్గా నడవలేని స్థితి. అయినా సరే, జీవనోపాధి కోసం ఆమె ఏకంగా చింత చెట్లు ఎక్కుతుండటం విశేషం. ప్రమాదకరమని తెలిసినా, చింత చెట్ల పైకి పాకుతూ చింతచిగురు కోయడం ఆమె దినచర్య. అలా సేకరించిన చింతచిగురును బుట్టలో పెట్టుకుని ఊరి వీధుల్లో తిరుగుతూ అమ్ముకుంటూ తన సొంత శ్రమనే నమ్ముకుని బతుకుతోంది. ఆమె పట్టుదల, సాహసం చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.?సుశీలమ్మకు ఒక కుమారుడు ఉన్నాడు. కొడుకు, కోడలు వేరుగా ఉంటున్నప్పటికీ, ఆమె కుమారుడి వద్దే నివసిస్తోంది. అయినప్పటికీ, కొడుకుపై ఆర్థికంగా ఆధారపడకుండా, తన కాళ్ల మీద తానే నిలబడాలనే ఆమె ఆలోచన ఆమె స్వాభిమానానికి నిదర్శనం. చిన్న చిన్న కష్టాలకే కుంగిపోతూ తప్పుడు నిర్ణయాలు తీసుకునే నేటి యువతకు, ఎనభై ఏళ్ల వయసులోనూ నవ్వుతూ శ్రమిస్తున్న సుశీలమ్మ ఒక రోల్ మోడల్ అని చెప్పవచ్చు.?శ్రమనే నమ్ముకున్న సుశీలమ్మ ఆత్మవిశ్వాసం ఎంత ఆదర్శవంతమైనదో.. ఆమె భద్రత అంతకంటే ముఖ్యం. ఎనభై ఏళ్ల వయసులో చింతచెట్లు ఎక్కడం ప్రమాదకరమైనందున, వృద్ధాప్యంలోనూ ఇంతటి పట్టుదలతో బతుకుతున్న ఈమెను ప్రభుత్వం, స్థానిక అధికారులు గుర్తించి, తగిన ఆర్థిక సాయం లేదా ప్రత్యేక పింఛన్ అందించి ఆదుకోవాలని దమ్మపేట ప్రజలు కోరుతున్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పుట్టినరోజు ను పురస్కరించుకొని మహిళలకు చీరల పంపిణీ**





**ఇల్లెందు న్యూస్:–**ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం 16వ వార్డు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి చైర్ పర్సన్ కు తినిపించి మహిళలలు ఒకరికి ఒకరు కేక్ ను తినిపించుకొని చైర్ పర్సన్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్,కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల సాధికారికత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు. అందుకే మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు, మహిళల పేరుమీద గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్ల పట్టా, మహిళలకు వడ్డీ లేని రుణం, 500 రూపాయలకే గ్యాస్ బండ, ఇందిరమ్మ చీరలు, ఈ విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. మహిళా పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఉల్లింగ సతీష్, మహిళా సంఘాల నాయ కురా లు కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు
తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి నాణ్యమైన విద్యను అందించాలి..

**– ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండాలి..**



**భద్రాద్రి కొత్తగూడెం మే 29:** ఈ ఏడాది విద్యా సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా మంత్రి ఉండటం చేత విద్యా వ్యవస్థ బలంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సౌకర్యాలు ఉండాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు టిఫిన్, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో విద్యాసంస్థలు పునర్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐకెపి,వివో ఏ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్





**ఇల్లందు న్యూస్ :–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఇల్లందు మండలం లో పనిచేస్తున్న ఐకేపీ, సెర్ప్ అనుబంధ వివోఏ ఉద్యోగులు , తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ , నిరాహార దీక్షా కొనసాగిస్తున్న క్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఖమ్మం ఉమ్మడి జిల్లా మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరాహార దీక్షా శిభిరంను సందర్శించారు.12 రోజులుగా సమ్మె చేస్తున్న వివో ఏ లకు మద్దతు తెలియచేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వివో ఏ, సెర్ఫ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు తమ ఎన్నికల ప్రణాళికలో పొందు పరిచి ఇచ్చిన హామీల మేరకు వివో ఏ ల వేతనాలు పెంచాలని , జీవో నెంబర్,58 ని సవరించాలని , అర్హులైన వివో ఏ లను కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో వివిధ వర్గాల ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి 2 1/2 సంవత్సరాలు గడిచినా, ఇచ్చిన హామీలను అమలు చేయలేక అన్ని వర్గాల ప్రజలను వంచన చేసి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని, తమ సమస్యల పరిష్కారం కోసం తుది వరకు పోరాటం చేయాలని , బి ఆర్ ఎస్ పార్టీ మీ సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహాయ సహాకారాలు అందిస్తుందని ఆయన భరోసానిచ్చారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ టౌన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారపాక వసంతరావు, పరికపల్లి రవి గౌడ్, రాచపల్లి శీను, సన రాజేష్,మూల గుండ్ల ఉపేందర్ రావ్, లలిత్ కుమార్ పాసి, వంగ సునీల్ కుమార్, శ్రీకాంత్, మునగంటి శివ,సన రాజేష్, గడ్డి శ్రీనివాస్, ఎండి అమీర్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి కుటుంబ సభ్యులపై తాను చేసినట్టుగా వచ్చిన ఆరోపణలకు నాకు ఎటువంటి సంబంధం లేదు పరుచూరి వెంకటేశ్వర్లు



**ఇల్లందు న్యూస్ :–** 29 –5 –2026న వివిధ పత్రికలలోను అబ్జర్వర్ షాడో లోను స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య వారి కుటుంబ సభ్యులపై బిఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ లో తాను ఆరోపణలు చేసినట్టుగా వచ్చిన వార్తల్లో నిజం లేదని ఆ ఆరోపణలకు నాకు ఎటువంటి సంబంధం లేదని ఈ వార్తలను ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఫోటో పెట్టి మాట్లాడినట్టుగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ప్రెస్ మీట్ డబ్బులు కట్టి వార్తను ప్రచురించాలని కోరిన పిమ్మట ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుల సూచన మేరకు అబ్జర్వర్ షాడో లో వార్తను రాయడం జరిగింది. ఈ వార్తను చూసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వర్లు ప్రెస్ మీట్ లో నేను మాట్లాడలేదని స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య వారి సతీమణి కోరం లక్ష్మి వారి సోదరుడు కోరం సురేందర్ తదితర కుటుంబ సభ్యులపై ఆరోపణ చేసినట్టుగా వచ్చిన వార్తలపై నిజం లేదని, శాసనసభ్యులు కోరం కనకయ్య పై ఆ విధంగా ఆరోపణలు చేసే స్వభావంకానీ నైజం కానీ నాది కాదని పర్చూరు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ వార్తను ఖండిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

# శాసనసభ్యులు కోరం కనకయ్య ను అవమానించేలా అసత్య ఆరోపణలు చేసిన పట్టణ బి ఆర్ఎస్ నాయకుల పై డిఎస్పీకి ఫిర్యాదు చేసిన బోళ్ల సూర్యం, మహమ్మద్ జాఫర్

**ఇల్లందు న్యూస్:–**ఎస్టీ ఆదివాసి వర్గానికి చెందిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వారి కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు ఇటీవల చేస్తున్న అసత్య, నిరాధార, రాజకీయ దుష్ప్రచారాలను ఇల్లందు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఇల్లందు పోలీసు డీఎస్పీ వెంకన్న బాబు ను కలిసి, ఎస్టీ ఆదివాసి వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గౌరవాన్ని దెబ్బతీసేలా, వారి కుటుంబ సభ్యులపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ సామాజికంగా, రాజకీయంగా అవమానించే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ పాషా, గిన్నారపు రాజేష్, సత్తాల హరీష్, తో పాటు మరికొందరిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద, ఇతర క్రిమినల్ చట్టాలతో కలిపి వెంటనే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.
ఒక గిరిజన ప్రజా ప్రతినిధి ఎదుగుదలను జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా వ్యక్తిగత దూషణలకు దిగడం అత్యంత బాధాకరం, ఖండనీయమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు, ఆరోపణలు ఏ రూపంలో వచ్చినా కాంగ్రెస్ పార్టీ సహించబోదని హెచ్చరించారు.
రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ నాయకుల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి చర్యలు వెంటనే ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, గిరిజన సమాజాన్ని



అవమానించే వారిపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

**– బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు**



**కుల్కచర్ల మే 30 :** ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ – 2026 కుల్కచర్ల మండల అధ్యక్షులు వెంకటేష్, ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేక నంద కళాశాలలో నిర్వహించిన కార్యాశాలలో పాల్గొన్న బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, ఎస్.ఐ.ఆర్. పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ కేశవులు, ఈ కార్యక్రమంలో కరణం ప్రహ్లాద్ రావు, మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో పవిత్రమైన హక్కు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఓటరు జాబితాను పారదర్శకంగా నిర్వహించడం కోసం ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక కార్యక్రమమే ఎస్.ఐ.ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు జరుగుతాయి. ప్రజలందరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలంటే ఓటరు జాబితాలో తమ పేరు సరిగా ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలి. యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి ఓటరుగా నమోదు కావాలి. ఎందుకంటే దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటులోనే ఉంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలి పిలుపునిచ్చారు. నా ఓటు -- నా హక్కు' అనే భావనతో ప్రతి పౌరుడు ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కులకచర్ల గ్రామ సర్పంచ్ వార్వల్ల అంజిలయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశా కమిటీ మెంబర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నీరటి కర్ణయ్య, సురేందర్ గౌడ్, మోనాచారి, మండల ప్రధాన కార్యదర్శిలు, బిఎల్ఏ 2 సభ్యులు, మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న బైక్ దొంగలు

**– ఒకే రోజు రెండు బైకులు చోరీ**

**– భయాందోళనలో పట్టణ ప్రజలు**



**వికారాబాద్ టౌన్ మే 30 :** రెచ్చిపోతున్న బైకు దొంగలు, ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌లు చోరీకి గురికావడంపై వికారాబాద్ పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలో తరచుగా చోరీ ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో దుండగులు మాస్టర్ కీలను ఉపయోగించి లేదా హ్యాండిల్ లాక్ పగలగొట్టి ద్విచక్ర వాహనాలను సులువుగా అపహరిస్తున్నారు. అలాంటి ఘటనే గురువారం రాత్రి వికారాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. ఒకే రోజు పట్టణంలోని పలు వార్డులలో రెండు బైకులు చోరీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి బాధితుడు చాకలి రాజేష్, తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే గురువారం రాత్రి కూడా తన టీఎస్ 34 సి 4516 నెంబరు గల స్పెండర్ బైక్, ను తన ఇంటి ముందు పార్కు చేసి పడుకున్నారు. రాజేష్ ఉదయం లేచి చూసేసరికి తన ఇంటి ముందు బైకు లేకపోవడంతో చోరీకి గురైందని భావించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పైన తెలిపిన నంబర్ గల బైకు ఎవరికైనా కనిపిస్తే.. ఈ నెంబర్ కి 8977882324 సాంప్రదించి సమాచారం ఇవ్వాలని ప్రజలను వేడుకున్న బాధితుడు రాజేష్,

**– జిల్లా కేంద్రంలోని వరుస చోరీలు**

జిల్లా కేంద్రంలోనే వరుస చోరీలకు పాల్పడుతూ దొంగలు రెచ్చిపోతున్నారు. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ వరుస చోరీల పట్ల పోలీసుల నిర్లక్ష్యమా లేదా దొంగల బరితెగింప అనే కోణంలో అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఓ జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉందంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఏంటి అని పట్టణ వాసులు కామెంట్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా పెట్టి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచి వికారాబాద్ పట్టణంలో జరుగుతున్న చోరీలను అరికట్టాలని పట్టణ ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.

# సమాజ మార్పు కోసం స్వేరోల పాత్ర ఎంతో కీలకం

**– స్వేరోస్ నెట్వర్క్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేష్**



**వికారాబాద్ మే 30 :** జ్ఞాన సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతీ స్వేరో భాగస్వాములు కావాలి. గ్రామ స్థాయి నుంచి పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతాం. విద్యా, క్రీడా రంగాలలో వికారాబాద్ జిల్లా స్వేరోలు ప్రత్యేక ముద్ర వేయాలని స్వేరోస్ నెట్వర్క్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేష్, అన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల పురోభివృద్ధికి సమాజంలో ఆశించిన మార్పు తీసుకురావడానికి స్వేరోల పాత్ర ఎంతో కీలకమని రాజేష్, పిలు పునిచ్చారు. ఒక మహోన్నతమైన ఆశయంతో ఏర్పడిన స్వేరోస్ నెట్వర్క్ ఆశయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా విజ్ఞాన సమాజ నిర్మాణమే ఏకైక ధ్యేయంగా ప్రతి స్వేరో నిరంతరం శ్రమించాలని కోరారు. సమాజంలో మూఢన మ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ దృక్పథంతో కూడిన చైతన్యాన్ని తీసుకురావడానికి స్వేరోలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

**– గ్రామ స్థాయి నుంచే కార్యాచరణ**

రాబోయే రోజుల్లో స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి పక్కా కార్యాచరణను ప్రారంభించబోతున్నాం" అని మీ రాజేష్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని యువతను, చదువుకున్న మేధావులను ఒకే తాటిపైకి తెచ్చి, స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక వికాసానికి కమిటీల ద్వారా అడుగులు వేస్తామని వివరించారు.

**– విద్యా, క్రీడా రంగాలపై ప్రత్యేక దృష్టి**

సమాజ గతిని మార్చే శక్తి ఒక్క విద్యకే ఉందని నమ్మిన స్వేరోలు విద్యా రంగంలో సరికొత్త విప్లవాన్ని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్య మైన విద్య అందేలా చూడటంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతి భను వెలికితీయడానికి స్వేరోస్‌నెట్వర్క్అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా, క్రీడా రంగంలో కూడా జిల్లా యువత ముందడుగు వేయాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేర్చే విధంగా స్వేరోలు ప్రత్యేక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రతి ఒక్కరినీ చైతన్యపరుస్తామని రాజేష్ అన్నారు.

# ఫైబర్ ఉండే స్నాక్స్ తింటే నిజంగానే మనకు మేలు జరుగుతుందా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్, ప్యాకేజ్డ్ స్నాక్స్ వినియోగం పెరుగుతున్న వేళ శరీరానికి అవసరమైన ఫైబర్ లోపం కూడా పెద్ద సమస్యగా మారుతోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో ఇప్పుడు ఫైబర్ కలిపిన స్నాక్స్ విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ ఫైబర్ నిజంగా ఆరోగ్యానికి ఉపయోగకరమా? లేక కేవలం మార్కెటింగ్ కోసమేనా? అనే సందేహాలు చాలా మందిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిపుణులు ఫైబర్ ఫోర్టిఫైడ్ స్నాక్స్‌పై ఆసక్తికరమైన విషయాలు వెల్లడిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఫైబర్ బ్లూబెర్రీ వంటి సహజ ఆహారం నుంచి వచ్చినా, ఫైబర్ కలిపిన స్నాక్స్ నుంచి వచ్చినా పేగుల్లోని మంచి బ్యాక్టీరియా దాన్ని దాదాపు ఒకే విధంగా గుర్తిస్తాయి. ఈ ఫైబర్ పేగుల్లో ఫెర్మెంటేషన్‌కు గురై షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇవి గట్ మైక్రోబయోమ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజుకు అవసరమైన 30 గ్రాముల ఫైబర్‌ను తీసుకోలేని వారికి ఈ ఫైబర్ కలిగిన స్నాక్స్ కొంత మేర ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. సహజ ఫైబర్‌కు, కృత్రిమ ఫైబర్‌కు తేడా అదే.. అయితే సహజ ఆహారాల్లో లభించే ఫైబర్‌కు, ఫోర్టిఫైడ్ స్నాక్స్‌లో కలిపే ఫైబర్‌కు కొన్ని ముఖ్యమైన తేడాలు ఉన్నాయని కూడా వారు స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు పండ్లు లేదా బెర్రీలు తింటే కేవలం ఒక రకం ఫైబర్ మాత్రమే కాదు, పెక్టిన్, సెల్యులోజ్, హెమిసెల్యులోజ్, రెసిస్టెంట్ స్టార్చ్ వంటి అనేక రకాల ఫైబర్లు శరీరానికి అందుతాయి. వీటిలో ప్రతి ఒక్కటి వేర్వేరు విధుల్లో పనిచేస్తుంది. అంతేకాదు సహజ ఆహారాల్లో ఫైబర్‌తో పాటు పాలీఫినాల్స్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, సూక్ష్మ పోషకాలు కూడా లభిస్తాయి. ఇవన్నీ కలిసి గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమిష్టిగా పనిచేస్తాయి. కానీ ఫైబర్ కలిపిన స్నాక్స్ ఈ సహజ సమ్మేళనాన్ని పూర్తిగా అందించలేవని నిపుణులు చెబుతున్నారు. స్నాక్స్ తయారీదారులు ఖర్చు, రుచి, నిల్వ సామర్థ్యం, వేడి తట్టుకునే గుణం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని కొన్ని పరిమిత రకాల ఫైబర్లనే ఉపయోగిస్తారని వివరించారు. అందుకే మార్కెట్‌లో లభించే చాలా ఫైబర్ స్నాక్స్‌లో ఇన్యూలిన్ అనే ఫైబర్ ను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది చికోరి వేర్ల నుంచి తీసుకునే ఫైబర్. ఇది తక్కువ ఖర్చుతో లభించడం, రుచి లేకపోవడం, వేడి తట్టుకోవడం వంటి కారణాలతో దీన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఉపయోగకరమేనా.. ఇన్యూలిన్ అత్యుత్తమ ఫైబర్ కాకపోయినా కొంతమేర ప్రయోజనం అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఫైబర్ లోపాన్ని తగ్గించడంలో ఈ స్నాక్స్ ఉపయోగపడవచ్చని, కానీ ఇవి సహజ ఆహారాలకు పూర్తిస్థాయి ప్రత్యామ్నాయం కావని హెచ్చరిస్తున్నారు. అందువల్ల పండ్లు, కూరగాయలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు వంటి సహజ ఫైబర్ వనరులను ఆహారంలో తప్పనిసరిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. అయితే ఫైబర్ లోపాన్ని కొంతవరకు భర్తీ చేయడంలో ఫైబర్ ఫోర్టిఫైడ్ స్నాక్స్ కూడా సహాయకరంగా ఉంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అధ్యక్ష పదవి రేసులో శరత్ కుమార్ రెడ్డి



**వికారాబాద్ మే 30 :** అధ్యక్ష పదవి రేసులో కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్ష పదవి రేసులో కేఎస్ఆర్, ట్రస్ట్ చైర్మన్ కె. శరత్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ను శరత్ కుమార్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు, రాబోయే ఎన్నికల్లో క్యాడర్‌ను నడిపించేందుకు ఆయనకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. శరత్ కుమార్ రెడ్డి వైపే అధిష్ఠానం మొగ్గు చూపుతోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# కరోనా అనంతరం చాలా మందికి వస్తున్న కొత్త ఆరోగ్య సమస్య.. బ్రెయిన్ ఫాగ్.. ఏంటిది..?



కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఒక విచిత్రమైన మానసిక సమస్యను ఎదుర్కొంటున్నారు. పని చేస్తున్నప్పుడు, చదువుతు న్నప్పుడు లేదా సాధారణ రోజువారీ పనులు చేస్తూ కూడా ఏకాగ్రత కోల్పోవడం, ఏదో మర్చిపోవడం, ఆలోచనలు స్పష్టంగా లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయి. గదిలోకి ఎందుకు వెళ్లామో మరిచిపోవడం నుంచి మాట్లాడుతున్న విషయాన్ని మధ్యలోనే మర్చిపోవడం వరకు ఈ సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. నిపుణులు దీనిని బ్రెయిన్ ఫాగ్ గా పేర్కొంటున్నారు. కరోనా తర్వాత జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఒత్తిడి, అధిక డిజిటల్ విని యోగం వంటి కారణాలతో ఈ సమస్య పెరిగి ందని చెబుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో ఉద్యోగాలు, చదువు, సమావేశాలు, స్నేహితులతో మాట్లాడటం అన్నీ ఆన్‌లైన్‌కే పరిమితమయ్యాయి. దీంతో రోజంతా స్క్రీన్‌ల ముందే గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకేసారి అనేక పనులు చేయడం, వరుసగా నోటిఫికేషన్లు రావడం, నిరంతరం వర్చువల్ మీటింగ్స్‌లో పాల్గొనడం వల్ల మెదడుకు విశ్రాంతి దొరకలేదు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి క్రమంగా ఏకాగ్రత తగ్గడానికి దారితీసిందని నిపుణులు చెబుతున్నారు. నిద్ర సమస్యలు..పని, వ్యక్తిగత జీవితాల మధ్య గీతలు చెదిరిపోవడంతో నిద్రించే సమయాలు కూడా పూర్తిగా మారిపోయాయి. రాత్రిళ్లు ఆలస్యంగా మేల్కొని ఉండటం, తగిన నిద్ర లేకపోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం దెబ్బతింటున్నాయి. తక్కువ నిద్ర కూడా నిర్ణయాలు తీసుకునే శక్తిని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా సమయంలో ఎదురైన ఆందోళన, ఒంటరితనం, భయం కూడా మెదడుపై తీవ్ర ప్రభావం చూపాయని చెబుతున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ స్థాయిలు పెరిగి, జ్ఞాపకశక్తి, నేర్చుకునే ప్రక్రియకు సంబంధించిన మెదడు భాగంపై ప్రభావం చూపుతుందని నిపుణులు వివరిస్తున్నారు. దీని వల్ల విషయాలు గుర్తుంచుకోవడం కష్టమవడం, దృష్టి నిలకడగా లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. చాలా కాలంగా లక్షణాలు..కొంతమందిలో కరోనా సోకిన తర్వాత కూడా ఈ లక్షణాలు కొనసాగుతున్నాయి. దీన్ని లాంగ్ కోవిడ్ లక్షణాల్లో భాగంగా పరిగణిస్తున్నారు. కరోనా నుంచి కోలుకున్న తర్వాత కూడా చాలామంది మానసిక అలసట, మందగించిన ఆలోచన, ఏకాగ్రత లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని వైద్యులు చెబుతున్నారు. బ్రెయిన్ ఫాగ్‌ను తగ్గించడానికి కొన్ని జీవనశైలి మార్పులు ఉపయోగపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం, భోజనం చేయడం వంటి క్రమబద్ధమైన అలవాట్లు మెదడుకు స్థిరత్వాన్ని ఇస్తాయి. రాత్రి వేళల్లో మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగాన్ని తగ్గించడం కూడా మంచిదని చెబుతున్నారు. నడక, యోగా, వ్యాయామం వంటి శారీరక చలనం మెదడుకు రక్తప్రసరణను మెరుగుపరచి ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుతాయి. అలాగే పని మధ్యలో కొంత సమయం స్క్రీన్‌లకు దూరంగా ఉండటం వల్ల మెదడుకు విశ్రాంతి లభిస్తుంది.హాబీలు పాటించాలి..పుస్తకాలు చదవడం, తోటపని, సంగీతం, వంట, చిత్రలేఖనం వంటి ఆఫ్‌లైన్ హాబీలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతిలో కొంత సమయం గడపడం, సూర్యకాంతి, స్వచ్ఛమైన గాలి తీసుకోవడం కూడా మెదడుకు ఉల్లాసాన్ని ఇస్తాయి. ధ్యానం, శ్వాసాభ్యాసాలు, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులు ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచడంలో సహాయపడతాయని సూచిస్తున్నారు. అయితే ఈ సమస్యలు తరచుగా ఎదురై రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే హెచ్చరిస్తున్నారు.

# వేసవిలో తలనొప్పి సమస్య రోజు రోజుకీ ఎక్కువవుతుందా.. అందుకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..



వేసవి వేడి రోజురోజుకీ పెరుగుతున్న కొద్దీ మైగ్రేన్ సమస్యతో బాధపడేవారిలో తలనొప్పి ఎక్కువవుతోంది. అధిక ఉష్ణోగ్రతలు, డీహైడ్రేషన్, ఎండలో ఎక్కువసేపు తిరగడం, నిద్రలేమి వంటి కారణాలు మైగ్రేన్‌ను మరింత తీవ్రమయ్యేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్ని సాధారణ జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించడం ద్వారా మైగ్రేన్ దాడులను కొంతవరకు నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. వేసవిలో మైగ్రేన్‌కు ప్రధాన కారణాలుగా భోజనం మానేయడం, సరైన నిద్ర లేకపోవడం, అధిక ఒత్తిడి, రాత్రివేళల్లో ఎక్కువసేపు మొబైల్ లేదా కంప్యూటర్ స్క్రీన్ చూడడం, ఎండలో ప్రయాణాలు చేయడం, ప్రాసెస్డ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వంటి అంశాలు ఉంటున్నాయి. కొంతమందిలో చాక్లెట్, చీజ్ వంటి ఆహారాలు కూడా ట్రిగ్గర్‌గా పనిచేస్తాయని చెబుతున్నారు.
వేళకు భోజనం చేయాలి..మైగ్రేన్ బాధితులు భోజన సమయాలను కచ్చితంగా పాటించడం చాలా ముఖ్యం. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఒకే సమయాల్లో తీసుకోవడం మంచిది. భోజనం మానేయడం వల్ల తలనొప్పి ముదిరే అవకాశముంటుంది. శరీరంలో నీటి లోపం లేకుండా చూసుకోవడం కూడా అత్యంత అవసరం. రోజుకు కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగాలి. గుండె లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీటి పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం మైగ్రేన్ నియంత్రణలో సహాయపడుతుంది. టోఫు, పనీర్, క్వినోవా, బాదం, పప్పులు, గుడ్లు, శనగలు, గ్రీక్ యోగర్ట్ వంటి పదార్థాలను ఆహారంలో చేర్చాలి. సాచ్యురేటెడ్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్‌ను తగ్గించడం మంచిది. ఇవి మైగ్రేన్ దాడులను పెంచే అవకాశం ఉంటుంది. టీ, కాఫీలకు బదులు వీటిని సేవించాలి..ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగకూడదు. వీలైతే వాటి బదులుగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. రోజూ ఆరు నుంచి పది గుమ్మడి గింజలు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉంటుంది. అలాగే రోజుకు సుమారు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పండ్ల రసాల కంటే పూర్తి పండ్లనే తినడం మంచిది. అదనంగా చక్కెర కలిపిన శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్, మద్యం వంటి వాటిని దూరంగా ఉంచాలి. అధిక చక్కెర కూడా మైగ్రేన్‌కు కారణమవుతుంది, అందుకే చాక్లెట్, చీజ్ వంటి పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి. వ్యాయామం కూడా ముఖ్యమే..
ఆహారంతో పాటు వ్యాయామం కూడా మైగ్రేన్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది.

# సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న పంత్




లక్నో సూపర్ జెయింట్స్ సంచలన ప్రకటన చేసింది. తమ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తికాక ముందే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ సీజన్‌లో లక్నో జట్టు పంత్ నాయకత్వంలో ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తనను తప్పించాల్సిందిగా పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంచైజీ అంగీకరిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది.లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తిగా ముగియకముందే.. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని ఆ ఫ్రాంఛైజీ అధికారికంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఐపీఎల్ 2026లో పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జెయింట్స్ దారుణ ప్రదర్శన చేసింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో పంత్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు."లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని రిషభ్ పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంఛైజీ అంగీకరించింది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అంత ఈజీ కాదు. కెప్టెన్‌గా రిషభ్ పంత్ ఇప్పటివరకు ఫ్రాంఛైజీకి గొప్పగా సేవలందించాడు" అని లక్నో సూపర్ జెయింట్స్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. వచ్చే సీజన్‌కు ముందు టీమ్‌ను పునర్నిర్మించడంపై తాము ఫోకస్ పెట్టినట్లు వెల్లడించింది.కాగా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కెరీర్ ఆరంభించిన రిషభ్ ఫంత్.. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు అనూహ్యంగా ఆ జట్టును వీడాడు. దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వచ్చేశాడు. ఇతర జట్లతో పోటీ పడి మరి లక్నో సూపర్ జెయింట్స్.. రికార్డు ధర రూ.27 కోట్లు వెచ్చించి.. పంత్‌ను దక్కించుకుంది. వెంటనే కెప్టెన్‌ను చేసింది. అయితే కెప్టెన్‌గా, ఆటగాడిగా పంత్ పూర్తిగా విఫలమయ్యాడు.లక్నో సూపర్ జెయింట్స్ రిషభ్ పంత్ సారథ్యంలో గత సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్ చేరకుండానే నిష్క్రమించింది. ఈ సీజన్‌లో అయితే ఇంకా దారుణ ప్రదర్శన చేసింది. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మొత్తంగా పత్ సారథ్యంలో లక్నో.. రెండు సీజన్లలో కలిపి కేవలం 10 మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. మరోవైపు బ్యాటర్‌గా కూడా పంత్ విఫలమయ్యాడు. ఐపీఎల్ 2025లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం 269 పరుగులు చేసిన అతడు.. ఈ ఏడాది 312 పరుగులు సాధించాడు. దీంతో విమర్శలపాలయ్యాడు.

# స్మృతి మంధాన గోల్డెన్ డకౌట్




ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో స్మృతి ఇన్నింగ్స్ తొలి బంతికే డకౌట్ అయింది. ఇప్పటి వరకు టీమిండియా తరఫున ఇన్నింగ్స్ తొలి బంతికే ఎవ్వరూ డకౌట్ కాలేదు.. ఈ చెత్త రికార్డు అందుకున్న తొలి బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్, యస్తికా భాటియా రాణించడంతో భారత్ భారీ స్కోర్ చేసి 38 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది.ఐసీసీ మహిళల టీ 20 వరల్డ్‌కప్ ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ఆడుతోంది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా చెమ్స్‌ఫోర్డ్‌లో గురువారం తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా టెంపరరీ కెప్టెన్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది.టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభించిన స్మృతి మంధాన తొలి బంతికే అవుటయింది. ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ వేసిన బంతిని డిఫెండ్ చేయగా అది చార్లీ డీన్ చేతుల్లోకి వెళ్లింది. దాంతో స్మృతి మంధాన మొదటి బంతికే డకౌట్ అయింది. టీమిండియా ఉమెన్స్ టీ20 చరిత్రలో మొదటి బంతికే డకౌట్ అయిన తొలి బ్యాటర్‌గా చెత్త రికార్డును మూటగట్టుకుంది. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో భారత మహిళల తరఫున అత్యధిక పరుగులు చేసిన స్మృతి మంధానకు ఇది ఆరో డకౌట్. టీమిండియా ఉమెన్స్ జట్టులో టీ20ల్లో అత్యధిక డకౌట్స్ అయిన ప్లేయర్‌గా మాత్రం షెఫాలీ వర్మ ముందు వరుసలో ఉంది. షెఫాలీ వర్మ ఏడు డకౌట్లతో మొదటి స్థానంలో ఉండగా.. టీమిండియా కెప్టెన్ హర్మత్ ప్రీత్ కౌర్ 6, స్మృతి మంధాన 6, జెమీమా రోడ్రిగ్స్ 6, దీప్తి శర్మ ఆరుసార్లు డకౌట్ అయ్యి ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. ఇక తొలి టీ20 మ్యాచ్‌కి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ దూరమైంది. ఎలాంటి గాయం కానీ, ఫిట్‌నెస్ సమస్య కానీ లేదని.. కేవలం విశ్రాంతి కోసమే ఆమె దూరమైనట్లు టాస్ సమయంలో స్మృతి మంధాన తెలిపింది. మిగతా మ్యాచ్‌లకు హర్మన్ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలి బంతికే వికెట్ కోల్పోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో మంచి స్కోరే నమోదు చేసింది. షెఫాలీ వర్మ కూడా 2 పరుగులకే అవుటవ్వడంతో మొదటి ఓవర్‌లోనే భారత్ ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఆ తర్వాత యస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్ కలిసి టీమిండియా స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. భాటియా 54, రోడ్రిగ్స్ 69 పరుగులు చేయగా ఆఖర్లో దీప్తి శర్మ 22 పరుగులు చేయడంతో భారత్ 188/7 పరుగులు చేసింది. భారత్ అందించిన 189 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ వికెట్ కీపర్ ఎమీ జోన్స్ 67 పరుగులతో పోరాడినప్పటికీ 20 ఓవర్లలో 150/8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో టీమిండియా 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ఆధిపత్యంలో ఉంది.

# భారత క్రికెట్‌లోకి వైభవ్ సూర్యవంశీ ఆగమనం




దిహేనేళ్ల వయసులో పిల్లలు ఆటపాటలతో కాలం గడుపుతారు. కానీ, ఆ పాలబుగ్గల చిన్నారి మాత్రం ప్రపంచ స్థాయి మేటి బౌలర్లను తన బ్యాట్‌తో చీల్చి చండాడుతున్నాడు. ఐపీఎల్‌లో పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న ఈ సంచలన ఆటగాడిపై తాజాగా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా లోకంలో దావానలంలా వ్యాపించాయి.రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగి ఐపీఎల్ 2026 సీజన్‌ను ఊపేస్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటతీరుకు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అవుతోంది. మొన్నటి ఎలిమినేటర్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు బాది ఈ యువ సంచలనం సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రపంచంలోనే అత్యుత్తమ కెప్టెన్, బౌలర్ అయిన పాట్ కమిన్స్ సైతం మూడు ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగి కూడా వైభవ్‌ను కట్టడి చేయలేకపోయానంటూ చేతులెత్తేయడం ఈ కుర్రాడి సత్తాకు నిదర్శనం. ఆ మ్యాచ్‌లో క్యాచ్ అవుట్ కాకుండా ఒక్క బౌండరీ కొట్టి ఉంటే, క్రిస్ గేల్ పేరిట ఉన్న మరికొన్ని రికార్డులు కరిగిపోయేవి. ఇప్పటికే ఒకే సీజన్‌లో 65 సిక్సర్లు బాది, గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును ఈ చిచ్చరపిడుగు ఎప్పుడో బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం అడుగు పెట్టకుండానే, ఐపీఎల్ వేదికగా ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లను వణికిస్తున్న వైభవ్ సూర్యవంశీని తక్షణమే భారత జట్టులోకి తీసుకోవాలంటూ సోషల్ మీడియాలో అభిమానులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో టీం ఇండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. రాబోయే జులై నెలలో ఇంగ్లాండ్ వేదికగా జరిగే టీ20 సిరీస్ ద్వారా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులోకి అరంగేట్రం చేయడం ఖాయమని గవాస్కర్ స్పష్టం చేశాడు. అప్పటివరకు ఈ అద్భుతమైన ఆటగాడిని ప్రత్యర్థి జట్లకు దొరకకుండా బీసీసీఐ ఒక రహస్య ఆయుధంగా దాచిపెడుతోందని గవాస్కర్ పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో టీం ఇండియా ఎంతో బలంగా ఉంది. ఇలాంటి తరుణంలో వైభవ్ సూర్యవంశీ లాంటి విధ్వంసకర బ్యాటర్ కూడా జట్టులోకి వస్తే ఇక భారత జట్టును ఆపడం ఎవరితరమూ కాదని మాజీలు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంగ్లాండ్ జట్టును వారి సొంత గడ్డపైనే మట్టికరిపించేందుకు బీసీసీఐ ఈ వ్యూహాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత జట్టు జూలై మాసంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జులై 1వ తేదీ నుంచి జులై 11వ తేదీ వరకు ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల భారీ టీ20 సిరీస్ జరగనుంది. ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ ద్వారానే వైభవ్ బ్లూ జెర్సీలో మైదానంలోకి అడుగుపెట్టబోతున్నాడనే వార్త అభిమానుల్లో ఎనలేని ఉత్సాహాన్ని నింపుతోంది.

# ఐపీఎల్ 2027లో సన్‌రైజర్స్ ఐదుగురు ఆటగాళ్లు ఔట్!

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఫ్రాంచైజీ యజమాని కావ్య మారన్‌కు క్రికెట్ అన్నా.. తన టీమ్ అన్నా ఎంత ప్రాణమో ఎందరికీ తెలిసిందే. స్టేడియంలో జట్టు కొట్టే ప్రతి ఫోర్, సిక్సర్‌కు కావ్య మారన్ ఎగిరి గంతేయడం.. వికెట్ పడినప్పుడు నిరాశతో ముఖం తిప్పుకోవడం ఫ్యాన్స్‌ను ఎంతో ఆకట్టుకుంటుంది. అయితే ఐపీఎల్ 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణంగా ఓడిపోవడంతో కావ్య మారన్ గుండె మరోసారి పగిలింది. స్టేడియంలో కావ్య మారన్ ఏడుపు ముఖం చూసిన నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఆమె కోసం చాలా బాధపడుతున్నారు.వేలంలో నీళ్లలా డబ్బులు కుమ్మరించి, ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన జట్టును కావ్య మారన్ తయారు చేసుకున్నారు. కానీ కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లో కోట్లు పెట్టి కొన్న ఆటగాళ్లు చేతులెత్తేయడంతో అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంతటి భారీ మొత్తాన్ని తీసుకుంటూ కూడా అత్యంత ముఖ్యమైన మ్యాచ్‌లో జట్టును నట్టేట ముంచిన కొందరు సీనియర్ల ప్రవర్తనపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2027 మెగా వేలానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఊహించని మార్పులు జరగడం ఖాయమని, ఐదుగురు స్టార్ ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.గత మూడేళ్ల ఐపీఎల్ చరిత్రను పరిశీలిస్తే, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కావ్య మారన్‌కు కేవలం బాధను మాత్రమే మిగిల్చింది. 2024లో లీగ్ దశలో అద్భుతంగా ఆడినప్పటికీ, ఫైనల్‌లో కేకేఆర్ ముందు పేకమేడలా కూలిపోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 2025లో అసలు ప్లేఆఫ్స్‌కు కూడా అర్హత సాధించలేక పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. 2026 సీజన్‌లో భీకరమైన ఆట తీరు కనబరిచినప్పటికీ.. అత్యంత కీలకమైన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ముందు చేతులెత్తేసింది.అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ వంటి దిగ్గజ ఓపెనర్లు ఉన్నప్పటికీ కీలక మ్యాచ్‌ల్లో వారు ఆడకపోవడంపై అభిమానులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# గుజరాత్ బౌలర్లకు ప్యాట్ కమిన్స్ విలువైన సలహా




అందరి కళ్ళు రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పైనే ఉన్నాయి. అతని విధ్వంసకర బ్యాటింగ్‌ను అడ్డుకోవడానికి గుజరాత్ బౌలర్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఒక విలువైన సలహాను అందించాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఫామ్ చూస్తుంటే ఏ బౌలర్‌కైనా చెమటలు పట్టడం ఖాయం. బౌలర్ల నామరూపాలు లేకుండా చేస్తూ మైదానంలో అతను సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌ను ముక్కలు ముక్కలు చేసిన వైభవ్, ఇప్పుడు అదే ముల్లాన్‌పూర్ పిచ్‌పై గుజరాత్‌తో తలపడనున్నాడు. దీంతో గుజరాత్ బౌలింగ్ విభాగం అతడిని ఎలా అవుట్ చేయాలనే దానిపై తీవ్రంగా బుర్ర బద్దలు కొట్టుకుంటోంది. ఏ చిన్న తప్పు చేసినా మ్యాచ్ చేజారిపోతుందనే భయం గుజరాత్ క్యాంప్‌లో స్పష్టంగా కనిపిస్తోంది.ప్రపంచ స్థాయి బౌలర్, సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం వైభవ్ సూర్యవంశీ దెబ్బకు తల్లడిల్లిపోయాడు. ఎలిమినేటర్ పోరులో బంతిని ఎక్కడ వేసినా సరే, వైభవ్ దాన్ని స్టాండ్స్‌లోకి పంపించడమే పనిగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే సీనియర్ బౌలర్ అయిన కమిన్స్ తన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 64 పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. వైభవ్ బ్యాటింగ్ ధాటికి కమిన్స్ ఎంతగా అల్లాడిపోయాడో ఈ గణాంకాలే చెబుతున్నాయి. "వైభవ్ సూర్యవంశీకి వేరే ఎక్కడ బంతి వేసినా వృథానే. అతడిని కట్టడి చేయాలంటే యార్కర్లు, స్లో బంతులు మాత్రమే ఏకైక మార్గం." అని ఎలిమినేటర్ ఓటమి అనంతరం ప్యాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాను అనుభవించిన పరాభవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈరోజు జరగబోయే క్వాలిఫయర్ 2 మ్యాచ్ కోసం గుజరాత్ బౌలర్లకు కమిన్స్ ఒక కీలకమైన రహస్యాన్ని చెప్పాడు. ముల్లాన్‌పూర్ పిచ్‌పై వైభవ్‌ను ఎదుర్కోవాలంటే కేవలం ఖచ్చితమైన యార్కర్లు, చాకచక్యమైన స్లోయర్ బంతులు మాత్రమే ఉపయోగపడతాయని తెలిపాడు. లైన్ అండ్ లెంగ్త్ కొద్దిగా తప్పినా అతను ఉపేక్షించడని హెచ్చరించాడు. మరి ఈరోజు మ్యాచ్‌లో గుజరాత్ బౌలర్లు కమిన్స్ ఇచ్చిన ఈ సలహాను పాటిస్తారా లేక వైభవ్ విధ్వంసానికి బలవుతారా అనేది చూడాలి.క్వాలిఫయర్ 2 పోరులో గెలిచిన జట్టు మే 31న జరిగే గ్రాండ్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. టైటిల్ పోరుకు అర్హత సాధించాలంటే గుజరాత్ జట్టు ముందుగా వైభవ్ సూర్యవంశీ అనే అతిపెద్ద అడ్డంకిని దాటాల్సి ఉంటుంది. ఈ రసవత్తర పోరులో విజయం ఎవరిని వరిస్తుందో కొన్ని గంటల్లో తేలిపోనుంది.

# వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**- ఎంపిక ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అనుమతి**



ఏషియన్ గేమ్స్ ట్రయల్స్‌లో పోటీపడే అంశంలో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ నెల జరగనున్న ఆసియా గేమ్స్ ఎంపిక పోటీలలో (సెలక్షన్ ట్రయల్స్) పాల్గొనేందుకు స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు అనుమతి ఇచ్చింది. ఇంతకు ముందు వినేశ్ ఫొగాట్ ఆసియా గేమ్స్ 2026 సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనవచ్చంటూ దిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ భారత రెజ్లింగ్ సమాఖ్య సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తన పరిధిని మీరిందని, ఎంపిక ప్రమాణాల ప్రకారం వినేశ్ అనర్హురాలని పేర్కొంది. అయితే డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌ను విచారించిన సుప్రీం దిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ స్థానంలో వేరొకరు ఉండి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదని, కానీ వినేశ్ ఈ దేశాన్ని గర్వపడేలా చేశారని వెల్లడించింది. ఇప్పటికే ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆమెకు హైకోర్టు అనుమతి ఇచ్చిందన్న అత్యున్నత న్యాయస్థానం ఈ దశలో వినేశ్‌ను వెనక్కి వెళ్లమని చెప్పడం సరికాదని వ్యాఖ్యానించింది. ప్రస్తుతానికి ఈ విషయంలో తాము ఏం చేయలేమని ఆమె పోటీల్లో పాల్గొనవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఐతే డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌పై వినేశ్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి అంశాలకు పరిష్కారం కోర్టుల్లో కాకుండా వ్యవస్థల్లోనే ఉండాలని అభిప్రాయపడింది. క్రీడాకారులు, అధికారులు, సంస్థల మధ్య సమన్వయం బలంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించింది. "ఇలాంటి విషయాల్లో భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి సమయంలో కోర్టులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. సమతుల్యత పాటిస్తూ కఠిన నిర్ణయాలు తీసుకోవాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. జస్టిస్ నరసింహ మాట్లాడుతూ, "హైకోర్టు ఇప్పటికే అనుమతి ఇచ్చిన తర్వాత వినేశ్‌లో ఆశలు, అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆమెను ఇంటికి వెళ్లిపోమని చెప్పడం సరైంది కాదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఏషియన్ గేమ్స్ అధికారులకు మే 14 నాటికే భారత క్రీడాకారుల పేర్లు పంపాల్సి ఉందని అన్నారు. అయితే ఆ గడువు ఇప్పటికే ముగిసిపోయిందని తెలిపారు. ఇది అంతర్జాతీయ సంస్థ పరిధిలో ఉండే అంశమని, భారత కోర్టుల పరిధిలోకి రాదని వాదించారు.అయితే వినేశ్‌కు ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చిన సుప్రీంకోర్టు, ఆమె డోపింగ్ పరీక్షలకు గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 2024 డిసెంబరులో వినేశ్ కొంతకాలం విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించిందని ధర్మాసనం గుర్తుచేసింది. అనంతరం 2025 జూలైలో ఆమె తల్లి అయ్యారని, 2026 జనవరి 1 నుంచి తాను తిరిగి అర్హత పొందుతానని డబ్ల్యూఎఫ్ఐకి సమాచారం ఇచ్చిందని తెలిపింది. జనవరిలో నిర్వహించిన డోపింగ్ పరీక్షకు వినేశ్ హాజరు కాలేదని, తాను హరియాణా ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లాల్సి వచ్చిందనే ఆమె వివరణను అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఐటీఏ) అంగీకరించలేదని ధర్మాసనం పేర్కొంది.

# పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు




అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.

# క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక





సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసండ్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది అసలు మరీచిక ఎవరు సంజుపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷-లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. ద్వితీయార్ధంలో వచ్చే మలుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ. అసలేది నిజమనే ఉత్సుకత రేకెత్తిస్తుంది. దర్శకుడు లాజిక్స్ గురించి పట్టించుకోనేలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తులు ఏ కథ చెబితే అది పోలీసులు విని అక్కడికక్కడికే కేసుపై ఓ నిర్ణయానికొచ్చేస్తుంటారు. ఆ కేసులో ఉన్న వ్యక్తుల్ని, పరిసరాల్ని కనీసం ఆరా తీయడం కానీ, వివరాలు తెలుసుకోవడం కానీ కనిపించదు. దాంతో తెరపై జరిగే తతంగం అంతా నాటకీయంగానే అనిపిస్తుంది . మొత్తంగా ఈ కథలో

# జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

తమిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.








# దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్- సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.అంతేకాదు, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి దేవిశ్రీ పూర్తి స్థాయిలో సంగీతం అందించలేకపోయారని, అందుకే ఆ బాధ్యతలను థమన్‌కు అప్పగించారనే ప్రచారం కూడా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఒకప్పుడు వరుసగా దేవిశ్రీతో పనిచేసిన పలువురు స్టార్ దర్శకులు ఇప్పుడు ఇతర సంగీత దర్శకుల వైపు మొగ్గు చూపుతుండటంతో.. సుకుమార్ కూడా అదే దారిలో వెళ్తారా అనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ఇంకా స్క్రిప్ట్ దశలోనే ఉందని సమాచారం. కథ పూర్తిగా సిద్ధం కాకముందే సంగీత దర్శకుడిని ఫైనల్ చేసే పరిస్థితి లేదని తెలుస్తోంది.

# పెద్దిపై అసత్య ప్రచారం

## ●ఇద్దరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు




'పెద్ది'పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు సమాచారం. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా విషయంలో టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా దీనిపై ఆన్‌లైన్ వేదికగా అసత్య ప్రచారం చేస్తోన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసింది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు 'పెద్ది'పై ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నట్లు టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆధారాలను సేకరించిన చిత్రబృందం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే చిత్ర నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న విషయం తెలిసిందే. సినిమా కాపీరైట్‌కు సంబంధించి చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన మద్రాసు హైకోర్టు వెకేషన్ బెంచ్ తాజాగా మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలు చేపట్టినట్లు అయింది. ఇప్పుడు ఇలా సోషల్ మీడియాలోనూ చిత్రబృందం యాక్టివ్‌గా ఉంటూ నిశితంగా పరిశీలించి నెగెటివిటీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది



# స్టైల్ మార్చిన తమిళనాడు సీఎం..

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన లుక్‌ను మార్చాడు. తన మేనేజర్ జగదీష్ పళనిసామి గృహప్రవేశ వేడుకలో సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి సందడి చేశారు. ఆయన ఎప్పుడూ కనిపించే నల్లటి బ్లేజర్ లుక్‌కు భిన్నంగా ఈ సాంప్రదాయ శైలిలో కనిపించడంతో అందరి దృష్టిని ఆకర్షించింది.తమిళనాడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి విజయ్ సాధారణంగా నల్లటి బ్లేజర్, తెల్లటి షర్ట్ మరియు నల్లటి ప్యాంటు ధరిస్తూ వస్తున్నారు. అయితే, చెన్నైలో జరిగిన తన మేనేజర్ జగదీష్ కొత్త ఇంటి ప్రారంభోత్సవానికి మాత్రం ఆయన పూర్తి సాంప్రదాయ లుక్‌లో హాజరయ్యారు. విజయ్ ఈ వేడుకకు విచ్చేసిన వీడియోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆయన ఇంట్లోకి అడుగుపెట్టగానే అక్కడున్న వారంతా చప్పట్లతో, కేరింతలతో ఘన స్వాగతం పలికారు. జగదీష్ కుటుంబ సభ్యులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ హగ్ చేసుకున్నారు. ఈ వేడుకకు హాజరయ్యే ముందు విజయ్ సచివాలయంలో కూడా ఇదే సాంప్రదాయ దుస్తులలో కనిపించడం విశేషం. జగదీష్‌తో మంచి అనుబంధం ఉన్న నటుడు కతీర్ కూడా ఈ వీడియోలో కనిపించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com